## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO: APTEL16151

Save Farmers

సంపుటి: 3 | సంచిక: 35 | శనివారం, ఆగస్టు 31, 2024 | ఎడిటర్: పి .వేణుగోపాల్ రెడ్డి | పేజీలు: 08 | వెల: రూ.2/-


# కాసులిస్తేనే కాన్పులు




- ప్రభుత్వ డాక్టర్ బాబా బుడేన్ నిర్వాకం
- చోద్యం చూస్తున్న వైద్యాధికారులు

హిందూపురం, (జనసముద్రం న్యూస్ ఆగస్టు 31) శ్రీ సత్య సాయి జిల్లా, హిందూపురం జిల్లా ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా ఏదైనా గర్భిణీకి సిజేరియన్ ఆపరేషన్ చేయవలసి వస్తే ఖచ్చితంగా రూ.10 వేల గైనకాలజీ డాక్టర్ బాబా బుడేన్ కు సమర్పించాల్సిందేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదివేలు ఇవ్వలేని వారికి చికిత్స చేయకుండా ఇతర ప్రవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తారని సిజేరియన్ ఆపరేషన్ అవసరమున్న గర్భిణీలు డబ్బులు ఇవ్వలేని పక్షంలో వారికి ఆపరేషన్ చేయకుండా నార్మల్ డెలివరీ కోసం పంపిస్తాడని, దీంతో తల్లి బిడ్డలకు ప్రమాదం ఏర్పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. డాక్టర్ బాబా బుడేన్ గతంలో పెనుకొండ, మడకశిరలలో కూడా ఇదే తరహా ఆరోపణలు ఎదుర్కొన్నారని, పవిత్రమైన వైద్య వృత్తిలో ఉంటూ, ప్రజల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని ఇలా డబ్బులు పిండడం భావ్యం కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా ఆసుపత్రి యందు 29 వ తేదీన జరిగిన 5 సిజేరియన్ ఆపరేషన్లు కు గాను ఒక్కొక్క బాలింత నుంచి పది వేల రూపాయలు వసూలు చేశాడని, ఇలా చూసుకుంటూ పోతే అతను బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ఎన్ని లక్షలు పోగు చేశాడో అర్థం చేసుకోచ్చు.

---

## రాష్ట్రానికి పచ్చ తోరణం



- పర్యావరణమే భావితరాల భవిష్యత్తు
- 50% పచ్చదనమే ప్రభుత్వ లక్ష్యం
- జీవ వైవిధ్యానికి చిరునామాగా ఏపీ.. 175 నగర వనాల అభివృద్ధి
- రాష్ట్రానికి 13 వన్య సంరక్షణా కేంద్రాలు, 3 జాతీయ పార్కులు, 2 జూ పార్కులు
- టైగర్ పార్కు, ఏనుగుల సంరక్షణ కేంద్రం
- మంగళగిరిలో ఘనంగా వన మహోత్సవం

# పర్యాటకానికి సొబగులు

- ఆధ్యాత్మిక, ప్రకృతి, హెల్త్ టూరిజంపై విడివిడిగా కార్యాచరణ
- తిరుమల తరహాలో యాదగిరిగుట్టకు ఆలయ బోర్డు
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో హెల్త్ హబ్
- హైదరాబాద్ వెలుపల వెయ్యి ఎకరాల్లో మరో జూ పార్క్
- అనంతగిరిలో ప్రకృతి వైద్య కేంద్రం.. రామప్ప ఆకృతిలో కీసర ఆలయం
- "స్పీడ్ ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పటేల్ రమేశ్ రెడ్డి

హైదరాబాద్ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక, ప్రకృతి, ఆరోగ్య విభాగాల్లో పర్యాటకం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను తయారు చేయాలని స్పష్టం చేశారు. పర్యాటకంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకుని.. వాటిలో మెరుగైనవి అనుసరించాలని సూచించారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డిలతో కలిసి శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

# సర్కారీ మద్యం షాపులకు గుడ్ బై

- కొత్త పాలసీలో పూర్తిగా ప్రైవేటు మద్యం దుకాణాలే
- ఆరు రాష్ట్రాల్లోని పాలసీలపై అధ్యయనం... ప్రభుత్వానికి ఎక్సైజ్ అధికారుల నివేదికలు
- తెలంగాణ పాలసీకే ప్రభుత్వ వర్గాల మొగ్గు?.... దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా నిర్ణయం.... దుకాణాలకు ఆన్‌లైన్‌లో లాటరీ ప్రక్రియ...2 వేల కోట్ల ఆదాయం రావచ్చని అంచనా
- షాపుల్లో మళ్లీ పర్మిట్ రూమ్‌లకు అనుమతి.... సెప్టెంబరు మొదటి వారంలో నోటిఫికేషన్.....అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం పాలసీ



జనసముద్రంన్యూస్, ఆగస్టు 30, అమరావతి. రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం షాపులకు గుడ్‌బై చెప్పడానికి రంగం సిద్ధమైంది. గత వైసీపీ ప్రభుత్వంలో అమలైన మద్యం పాలసీ ముగింపు దశకు చేరింది. సెప్టెంబరు తర్వాత రాష్ట్రంలో ఎక్కడా ప్రభుత్వ మద్యం దుకాణాలు కనిపించవు. పూర్తిగా ప్రైవేటు షాపులే ఉండేలా ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీని రూపొందిస్తోంది. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలపై ఆ శాఖ అధికారులు అధ్యయనం చేసి ఇటీవల ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. వాటిలో తెలంగాణ తరహా పాలసీనే ఉత్తమంగా ఉందనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. తాజాగా ఏర్పాటుచేసిన కేబినెట్ సబ్ కమిటీ ముందు ఈ నివేదికలు ఉంచి పాలసీకి తుది రూపు తీసుకురానున్నారు. అయితే దాదాపుగా తెలంగాణ పాలసీకే ప్రభుత్వ వర్గాలు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.

**దరఖాస్తులపై ఆదాయ లక్ష్యం**

రాష్ట్రంలో 2017లో చివరిసారిగా ప్రైవేటు మద్యం షాపులకు పాలసీ విడుదలైంది. 2019లో అది ముగిసిన తర్వాత అదే సంవత్సరం అక్టోబరు 1 నుంచి వైసీపీ సర్కారు ప్రభుత్వ మద్యం షాపుల పాలసీని అమల్లోకి తెచ్చింది. అప్పటివరకూ 4,380 షాపులు ఉంటే వాటిని 3,500కు కుదించి ప్రభుత్వ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత మరోసారి షాపుల సంఖ్యను 2,934కు కుదించారు. ఇవికాకుండా టూరిజం కేంద్రాల్లో షాపుల పేరుతో మొత్తం 3,392కు పెంచారు. ఇప్పుడు దాదాపుగా అదే సంఖ్యలో షాపులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 2023లో తెలంగాణ లిక్కర్ పాలసీ ప్రకటించినప్పుడు దరఖాస్తు ఫీజు కింద రూ.2,628 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఈ రూపంలో కనీసం రూ.2వేల కోట్ల వరకూ వస్తుందని అంచనా వేస్తున్నారు. కొత్త పాలసీలో దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు(నాన్–రిఫండబుల్)గా నిర్ణయించారు. ఒక్కో షాపునకు సగటున 40 దరఖాస్తుల ప్రకారం చూసినా రూ.2,300కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అయితే మొత్తం దుకాణాల్లో 10శాతం అంటే దాదాపు 300 వరకూ గీత కార్మికులకు కేటాయించాలి. వాటికి ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉండదు. దీంతో రూ.2వేల కోట్ల వరకూ ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

**అంతా ఆన్‌లైన్‌లోనే**

కొత్త పాలసీని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొస్తున్నారు. దరఖాస్తుల నుంచి లాటరీ వరకూ మొత్తం ఆన్‌లైన్‌లోనే ప్రక్రియ చేపడతారు. తొలుత లాటరీకి వెళ్లాలా? వేలం ప్రక్రియ చేపట్టాలా? అనే అంశాలపై కసరత్తు చేశారు. వేలం విధానంలో ప్రారంభంలో ఆదాయం ఎక్కువ వచ్చినా, ఆ తర్వాత స్థిరత్వం ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎక్కువ ధరకు లైసెన్సులు పొందినవారు మధ్యలోనే షాపును వదిలేస్తే అది ఆదాయ నష్టంతో పాటు, ఇతర అంశాలపైనా ప్రభావం చూపుతుందని, అందువల్ల లాటరీ విధానంలో ఎంపిక చేయడమే ఉత్తమమని భావిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తొలిసారి బార్ పాలసీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. అది వేలం విధానం కాగా ఇప్పుడు లాటరీ ప్రక్రియను ఆన్‌లైన్‌లో చేపట్టనున్నారు. అలాగే పాత విధానం తరహాలో షాపుల్లో పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇవ్వనున్నారు. గతంలో ప్రైవేటు షాపు పక్కనే మద్యం సేవించేందుకు పర్మిట్ రూమ్ ఉండేది. ప్రభుత్వ షాపుల విధానంలో వాటిని తొలగించారు. దానివల్ల మందుబాబులు రోడ్లపైనే మద్యం తాగే దుస్థితి వచ్చింది. దానిని అరికట్టేందుకు రూమ్‌లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

**వారం, పది రోజుల్లో పాలసీ**

కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం వారం, పది రోజుల వ్యవధిలో ప్రకటించనుంది. ప్రభుత్వ మద్యం షాపుల పాలసీ సెప్టెంబరుతో ముగుస్తుంది. అక్టోబరు 1 నుంచి ప్రైవేటు షాపుల పాలసీ అమల్లోకి వస్తుంది. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, లాటరీ ప్రక్రియను 20 రోజుల్లో పూర్తిచేసేలా షెడ్యూలు రూపొందిస్తున్నారు. మరోవైపు సెప్టెంబరు 5 నుంచి ఎక్సైజ్‌లో బదిలీలు ప్రారంభం కావాలి. ఈలోగా ఎక్సైజ్ శాఖ పునర్‌వ్యవస్థీకరణ జీవోలు విడుదల చేయాలి. ఒకేసారి అటు బదిలీలు, ఇటు కొత్త పాలసీ అంటే ఇబ్బందులు వస్తాయని భావించిన అధికారులు ప్రస్తుతానికి సిబ్బందిని సర్దుబాటు చేసి పాలసీ ప్రక్రియ ముగించాలని భావిస్తున్నారు. పాలసీ అమల్లోకి వచ్చాక బదిలీలు చేపట్టాలనే ఆలోచన చేస్తున్నారు.

**వైసీపీ కమీషన్ పాలసీ**

రాష్ట్రంలో తొలినుంచీ ప్రైవేటు మద్యం షాపుల పాలసీనే ఉంది. లైసెన్సీలు ప్రభుత్వం నుంచి మద్యం కొనుగోలు చేసి వాటిని షాపుల్లో విక్రయిస్తారు. ఫలితంగా వారికి 10శాతం మార్జిన్ లభిస్తుంది. అందులోనే షాపుల అద్దెలు, ఖర్చులు, సిబ్బంది జీతాలు చెల్లించుకునేవారు. 2014 తర్వాత టీడీపీ ప్రభుత్వంలో ప్రయోగాత్మకంగా 10శాతం షాపులను ఎక్సైజ్ శాఖ ద్వారా నడిపించే విధానం అమలు చేశారు. కానీ వాటిలో ప్రైవేటు షాపుల స్థాయిలో అమ్మకాలు జరగలేదు. దీంతో ప్రభుత్వ మద్యం షాపులతో ప్రయోజనం లేదని అప్పట్లోనే తొలగించారు. కానీ వైసీపీ ప్రభుత్వం పక్కా ప్లాన్‌తో ప్రభుత్వ షాపుల విధానాన్ని తీసుకొచ్చింది. ప్రభుత్వ షాపులు అయితే మద్య నిషేధం అమలు చేయడం సులభమవుతుందని మొదట్లో ప్రచారం చేసింది. కానీ రెండు నెలలకే అసలు విషయం బయటపడింది. సొంత బ్రాండ్లు అమ్ముకోవడానికి, మద్యం కంపెనీల వద్ద కమీషన్ల వసూలే లక్ష్యంగా ఆ పాలసీని అమలు చేశారు. ప్రైవేటు షాపులైతే ప్రజలు ఎక్కువగా తాగే బ్రాండ్లనే అందుబాటులో ఉంచుతాయి. ప్రభుత్వ షాపుల్లో అందుకు విరుద్ధంగా వైసీపీ పెద్దలు చెప్పిన బ్రాండ్లనే బలవంతంగా అమ్మించారు. వినియోగదారులకు మరో దారి లేకుండా నాసిరకం బ్రాండ్లు తాగేలా చేశారు. ఫలితంగా వైసీపీ పెద్దలకు కేవలం కమీషన్ల రూపంలోనే రూ.3,113కోట్లు వెళ్లాయి.

**కేబినెట్ సబ్‌కమిటీ నియామకం**

నూతన మద్యం పాలసీ రూపకల్పనలో సిఫారసులకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంఎసఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ కమిటీలో ఉన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత విధానం, అందులో ఇబ్బందులు, లోపాలను గుర్తించి కొత్త పాలసీ ఎలా ఉండాలనే దానిపై ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో పాలసీలపై చేసిన అధ్యయనం వివరాలను పరిశీలించి ముసాయిదా పాలసీని మంత్రిమండలికి సమర్పిస్తారు.

**శుక్రవారం సెబ్ రద్దు జీవో**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)ను రద్దుచేసే జీవోను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేయనుంది. ఎక్సైజ్ శాఖను పునర్‌వ్యవస్థీకరించాలని, సెబ్‌ను రద్దు చేయాలని తాజాగా కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టింది. ఇప్పటికే శాఖ పునర్‌వ్యవస్థీకరణపై అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. అందుకు అనుగుణంగా సెబ్‌ను రద్దుచేసి, పూర్తిగా పాత విధానంలోకి ఎక్సైజ్ శాఖను తీసుకురానున్నారు.

# 48వ వార్డు సమస్యలు పై విష్ణు కుమార్ రాజుకు వినతి పత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు

- ప్రజా అవసరాల నిమ్మితం మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని కోరిన గంకల
- పెరిగిన జనావాసాల దృష్యా నూతన కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టాలని అభ్యర్థన
- కొండవాలు ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరిన గంకల కవిత అప్పారావు



జనసముద్రం న్యూస్, కప్పరాడ,విశాఖపట్నం,ఆగస్టు30 విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణు కుమార్ రాజును జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి పలు దీర్ఘ కాళిక సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల సమస్యలు పరిష్కారం చేసేందుకు గుడ్ మార్నింగ్ గంకల అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రతి రోజు వార్డులో పర్యటన చేస్తూ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారుల వద్దకు,నాయకుల వద్దకు తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారం చూపడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పెన్మత్స విష్ణు కుమార్ రాజును కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని వార్డులో వర్ష కాలం ఏర్పడినపుడు కొండవాలు ప్రాంతం కావడం వార్డు ప్రజలకు గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకొని బ్రతికే సమస్య ఏర్పడుతుందని,ఎగువ ప్రాంతం కావడంతో వర్షపు నీరు దిగువకు రావడం వర్షపు నీరు ప్రవాహనికి తగిన డ్రైనేజీలు లేకపోవడం వలన ఇబ్బందులు కలుగుతున్నాయని కావున వార్డులో పలు ప్రాంతాలలో సీసీ రోడ్డు నిర్మాణం,వాటికి ఇరువైపులా కాలువలు,మెయిన్ డ్రైనేజ్ నిర్మాణం,మెట్లు నిర్మాణం,ప్రహరీ గొడ నిర్మాణం చేయాలని కోరడమైనదని అదేవిదంగా వార్డు ప్రజల మౌలిక సదుపాయాలలో భాగంగా 48వ వార్డులో నివాసం ఉంటున్న సుమారు 40వేల మంది ప్రజలకు మౌలిక వసతుల కల్పన ఏర్పాటు కొరకు,వారి అవసరార్థం ఉన్నటువంటి కమ్యూనిటీ భవనాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయలకు కేటాయించడం ద్వారా వార్డు ప్రజలు తమ ఇంట్లో జరిగే శుభకార్యాల నిమ్మితం లక్షల రూపాయలు వెంచించి వివిధ కార్యక్రమాలు చేసుకోవం జరుగుతుంది. దీని వలన ప్రజలు ఎన్నో రకాలుగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని కావున పెరిగిన జనాభా దృష్యా వార్డు పరిధిలో సుమారు ఐదు నూతన కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాతావరణంలో మార్పులు సంభవించడం ద్వారా, అకాల వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు బారిన పడి మలేరియా, డయేరియా,ఫైలేరియా,డెంగీ వంటి విష జ్వరాలు,వ్యాధులతో వార్డు ప్రజలు ఎన్నో రకాల ఆరోగ్యపరమైన,ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదురుకుంటున్నారని 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులతో సమీక్షా జరపాలని,పరిసరాల అపరిశుభ్రంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డయేరియా, ఫైలేరియా, డెంగీ వ్యాధులు, విష జ్వరాలు అధికంగా వస్తున్నాయని ఈ విషయమై శానిటేషన్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోనేలా ఆదేశాలు జారీ చేయాలనీ,గ్రామాల్లో ప్రజలకు అధికారులతో పరిశుభ్రత,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని,వార్డులో ఇంటింటికి జ్వరాలపై సర్వే నిర్వహించి సర్వేలో లార్వా,జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించి వారికీ వైద్యం అందించాలని,వార్డు పరిధిలో గల ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు,వైద్యులు ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలనీ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ విషయమై విష్ణు కుమార్ రాజు సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు తెలిపారు.

# హరితాంధ్ర కోసం అడుగువేద్దాం

- ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం వనం మనం మహోత్సవం లక్కిరెడ్డిపల్లి
- లక్కిరెడ్డిపల్లి మండలం రాయచోటి నియోజకవర్గం



జనసముద్రం న్యూస్,ఆగస్టు 30, లక్కిరెడ్డిపల్లి పట్టణ సమీపంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల వెలుగు నగర వనం నందు సామాజిక అటవీ విభాగ ఆధ్వర్యంలో ఉపాధి ఏపీఓ పెంచలయ్య గారితో జిల్లా అటవీ శాఖ అధికారి, అటవీ శాఖ సబ్ డివిజనల్ అధికారులు, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎంఈఓ, చక్రి నాయక్, ఇన్స్పెక్టర్, రవీంద్రబాబు, మండల యువ నాయకులు, యనమల మదనమోహన్ , షఫీ నాయక్, ఆర్యుపుల్లా, మొక్కలు నాటారు. జిల్లా వ్యాప్తంగా ఒక్కరోజే 68 వేల మొక్కలు నాటడం జరిగింది. ఎక్కడైతే చెట్లు నాటామో వాటిని అలా వదిలి వెయ్యకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలి. రాష్ట్రంలో అత్యంత అటవీ ప్రాంతం ఉన్న జిల్లాలలో అన్నమయ్య జిల్లా కూడా ఒకటి. దాదాపు 36% భూభాగం అటవీ ప్రాంతంగా ఉంది. అయితే మనమందరం ఒక బాధ్యతగా అడవిలోని చెట్లను కాపాడుకోవాలి. మండల లో మొక్కలను విరివిగా నాటాలి. బఫర్ జోన్లలో, రోడ్ల పక్కన, పార్కులు, పాఠశాలలు, కాలేజీలు, ఇంటి పరిసరాలలో ఎక్కడ వీలైతే అక్కడ చెట్లను పెంచుకోవాలి. ఈ సంవత్సరం మండల లో మరియు రాయలసీమలో వర్షాలు చాలా తక్కువ పడ్డాయి. వర్షాలు పడాలన్నా... పంటలు పండాలన్నా కూడా మనందరికీ చెట్లు ఎంతగానో అవసరం. ఎక్కడైతే చెట్ల, సంపద వృక్ష సంపద, అటవీ శాతం ఎక్కువగా ఉంటుందో అక్కడ వర్షాలు బాగా పడతాయి. అడవి ఎక్కడ ఉంటుందో అక్కడ నేల కూడా కోతకు గురి కాదు. మనకున్న అత్యంత సహజ వనరుల్లో నేల కూడా ఒకటి. నేలలు ఏర్పడాలంటే 15 సంవత్సరాలు పడుతుందని అంచనా. సారవంతమైన నేల, మట్టి కొట్టుకుపోతే పంటలు పండవు. అనేక ఇబ్బందులు వస్తాయి. అత్యంత విలువైన నేలను కాపాడేది చెట్లు. అలాంటి చెట్లను మనం కాపాడుకుంటూ విరివిగా పెంచాలి. ఈ కార్యక్రమంలో టీచర్లు, ఆంజనేయులు, పి ఆంజనేయులు, నసీరుద్దీన్, మసూద్, ఉమా, రాజు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిని తట్టుకోలేక ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య



జనసముద్రంన్యూస్, ఆగస్టు 30,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.క్యాన్సర్ వ్యాధి ని తట్టుకోలేక వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన వెల్దుర్తి లో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే వెల్దుర్తి గ్రామానికి చెందిన అంజమ్మ (36) గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతొంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స తీసుకొంటుంది. శుక్రవారం భర్త ఇంట్లో లేని సమయంలో ఒంటరిగా ఉన్న అంజమ్మ క్యాన్సర్ వ్యాధి బాధను తట్టకోలేక ఇంట్లోని ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఘటన గురించి తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నూతన మున్సిపల్ ఛైర్మన్ పోలూరి ని కలిసిన 5వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, ఆగస్టు 30, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 5వ వార్డు చెన్నకేశవ కాలనీ కి చెందిన కొంతమంది టీడీపి నాయకులు, కార్యకర్తలు మాచర్ల పట్టణ నూతన మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్ల రాములు (82 వ బూత్ ఇంచార్జ్ ), జగన్నాధం రమేష్, ఆలేటి దాసు, షేక్ సైదులు, షేక్ నజీర్, జగన్నాధం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ టేక్ చేస్తూ అదుపు తప్పి లారీ బోల్తా



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల.ఆగస్టు30. మాచర్ల పట్టణం దాటిన తర్వాత శ్రీశైలం రోడ్ లోని కొత్తగా తయారవుతున్న పార్క్ వద్ద కు రాగానే ముందుగా వెళ్తున్న లారీ ని కెసీపి సిమెంట్ లోడ్ తో వెళ్తున్న మరో లారీ ఓవర్ టేక్ చేస్తుండగా అదుపు తప్పి ఒక్కసారిగా లారీ రోడ్ పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి ప్రాణహాని జరుగలేదు.

# ముటుకూరు లో ఉచిత వైద్య శిబిరం

- సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఆగష్టు30, పల్నాడు జిల్లా, దుర్గి మండలం. ది.30-080-2024 అనగా శుక్రవారం దుర్గి మండలం ముటుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సీజనల్ వ్యాధులపై కాలనీవాసులకు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఈమూడు నెలల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రస్తుతం గ్రామాలలో దోమ కాటు వల్ల ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని, ప్రధానంగా దోమ కాటు వల్ల మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు అనే నాలుగు రకాల వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని , అలాగే కలుషిత ఆహారం, కలుషిత నీరు త్రాగడం వల్ల టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్నారని, వీటి విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వుండి పరిశుభ్రత పాటిస్తూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ రాత్రివేళలో దోమ కాటుకు గురికాకుండా పుల్లుగా బట్టలు ధరిస్తూ, కాచి చల్లార్చిన నీటిని తాగుతూ, దోమతెరలు వాడుతూ, పరిశుభ్రత పాటించినట్లయితే ఈ వ్యాధులు బారి నుండి బయటపడవచ్చునని, ఈ వ్యాధుల లక్షణాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా కాలనీవాసులు ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం తీసుకోవాలని అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ అడిగిన వెంటనే కాలనీలో సీజనల్ వ్యాధులపై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, సీజనల్ వ్యాధులపై కాలనీవాసులకు అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసాద్ మాట్లాడుతూ ఈ సీజన్లో ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, దోమకాటు గురికాకుండా చూసుకోవాలని ఒకటి రెండు రోజులు జ్వారాలు వస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని, ఈ వ్యాధులకు సంబంధించి రక్త పరీక్షలు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చేస్తారని, అలాగే మందులు కూడా ఇస్తారని ఇలాంటి అవకాశాలను అందరూ కూడా ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేస్తూ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ మెడికల్ క్యాంపు నందు సుమారు 50 మందికి వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ముటుకూరు జడ్పీ హైస్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, ముటుకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మాచర్ల రవీంద్రబాబు, ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేల్ సూపర్వైజర్ M.వెంకటేశ్వర్లు, పీమేల్ సూపర్వైజర్ సిహెచ్ సామ్రాజ్యం, ఏఎన్ఎం అన్నమ్మ, పద్మ, ఆశావర్కర్లు బంకా నాగమణి ,మాచర్ల మరియమ్మ, మాచర్ల వెంకమ్మ సైదమ్మ ,లక్ష్మి , స్కూల్ హెచ్ఎం రమాదేవి, టీచర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాసులిస్తేనే కాన్పులు చేస్తా

- ప్రభుత్వ డాక్టర్ బాబా బుడేన్




హిందూపురం, (జనసముద్రం న్యూస్, ఆగస్టు 30) శ్రీ సత్య సాయి జిల్లా, హిందూపురం జిల్లా ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా ఏదైనా గర్భిణీకి సిజేరియన్ ఆపరేషన్ చేయవలసి వస్తే ఖచ్చితంగా రూ.10 వేల గైనకాలజీ డాక్టర్ బాబా బుడేన్ కు సమర్పించాల్సిందేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదివేలు ఇవ్వలేని వారికి చికిత్స చేయకుండా ఇతర ప్రవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తారని సిజేరియన్ ఆపరేషన్ అవసరమున్న గర్భిణీలు డబ్బులు ఇవ్వలేని పక్షంలో వారికి ఆపరేషన్ చేయకుండా నార్మల్ డెలివరీ కోసం పంపిస్తాడని, దీంతో తల్లి బిడ్డలకు ప్రమాదం ఏర్పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. డాక్టర్ బాబా బుడేన్ గతంలో పెనుకొండ, మడకశిరలలో కూడా ఇదే తరహా ఆరోపణలు ఎదుర్కొన్నారని, పవిత్రమైన వైద్య వృత్తిలో ఉంటూ, ప్రజల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని ఇలా డబ్బులు పిండడం భావ్యం కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా ఆసుపత్రి యందు 29 వ తేదీన జరిగిన 5 సిజేరియన్ ఆపరేషన్లు కు గాను ఒక్కొక్క బాలింత నుంచి పది వేల రూపాయలు వసూలు చేశాడని, ఇలా చూసుకుంటూ పోతే అతను బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ఎన్ని లక్షలు పోగు చేశాడో అర్థం చేసుకోచ్చు. తన దగ్గర వచ్చే ప్రతి రోగి నుంచి ఏదో ఒక వంకతో డబ్బులు వసూలు చేస్తాడని, ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని చెబుకుంటున్నారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉంటే, ఇంకొక పక్క ఇలాంటి అవినీతిపరులైన డాక్టర్లు మరియు సిబ్బందిచే ప్రజలకు లభించవలసిన ఫలాలు అందని ద్రాక్షలా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మరియు జిల్లా వైద్యాధికారి మంజు వాణి వెంటనే స్పందించి, విచారణ చేపట్టి, డాక్టర్ బాబా బుడెన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# 31వ తేదీన జరిగే పెన్షన్ల మహోత్సవ ప్రతి నేత పాల్గొనాలి

- తెలుగుయువత మండల వైస్ ప్రెసిడెంట్ పిల్లిండ్లమహేష్



రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు ,30 ఆగస్ట్ 31వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నేత సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు , క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జులు, ఇతర పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయాలి. స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ, ఇన్‌చార్జ్ నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా కనీసం 10 లబ్ధిదారులకు పైగా పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలి. ఆ రోజు మొత్తం నాయకులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపైనే ఉండాలి.

# పొదుపు, భీమా పై అవగాహనా కార్యక్రమం







జనసముద్రంన్యూస్, ఆగస్టు 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఐటిసి మరియు సెర్చ్ ఆధ్వర్యంలో ది. 30-08-2024 శుక్రవారం నాడు "ఆరోగ్య భీమా మరియు ఆర్థిక అక్షరాస్యత" అంశాల పై పారిశుధ్య కార్మికులకు మండల స్థాయి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీఓ ప్రసాద్, ఈఓపిర్డి మకట్ లాల్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు ట్రైనర్ బొల్లయ్య మాట్లాడుతూ అనేక రకాలయినటువంటి ఆర్థిక మరియు ఆరోగ్య భీమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ మిత్రులకు ఒక సంవత్సరం భీమాను ఈఓపిర్ డి మకట్ లాల్ నాయక్, వినోద్ కుమార్ లు అందిస్తామని తెలియచేయడంతో క్లాప్ మిత్రులు ఆనందంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సి ఓ మాడెబోయిన గురు ప్రసాద్, సతీష్,మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ హై స్కూల్లో వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి న్యూస్ జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, జిల్లా పరిషత్ హైస్కూల్ లో,మన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కొరకు కూడా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం హై స్కూల్లో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ముందుగా మొక్కలు నాటారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటాలని మొక్కలు మనకు అవసరమైన ప్రాణవాయువుని పర్యావరణాన్ని కాపాడతాయని మానవాళి అభివృద్ధిలో మొక్కలు ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి, గడ్డం మనుగు రవికుమార్, మండల్ ప్రెసిడెంట్, పసుపులేటి రాము, సెక్రటరీ అశోక్ ,చాట్రాది ప్రసాద్, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోల మధు కుమార్, టిడిపి నాయకులు పద్దం వెంకటకృష్ణ, జడ్పిటిసి మల్లు వసంతరావు, చిర్రి శీను, తాసిల్దార్, సందీప్ గౌడ్, సిఐ. బి. వెంకటేశ్వరరావు, ఎస్సై, నవీన్ కుమార్, హెచ్ఎం, చంద్రావతి, అశోక్ కుమార్, వెంకటేశ్వరావు, వీరాజు, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు,

# ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలపై ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక వినతి పత్రం



జన సముద్రం న్యూస్,30 ఆగస్టు,అనంతపురం. అనంతపురం జిల్లాలో ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పరిష్కారం కోరుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే. అల్తాఫ్ ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారికి వినతి పత్రం సమర్పించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన పది రూపాయల నాణ్యమును బస్టాండు లోని రిజర్వేషన్ కౌంటర్లలో మరియు కండక్టర్లు నిరాకరిస్తున్నారు అలా నిరాకరించడం నేరం ,కావున పది రూపాయల నాణ్యం అన్నిచోట్ల చలామణి కావడానికి ఉత్తర్వులు జారీ చేయాలి , బస్టాండ్లలో నిబంధనలకు విరుద్ధంగా యం.ఆర్.పి. ధరలకంటే అధికంగా వసూలు చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి , బస్టాండ్ మరుగుదొడ్లలో మూత్ర విసర్జనకు కూడా డబ్బు వసూలు చేస్తున్నారు మూత్ర విసర్జన పూర్తిగా ఉచితమని బోర్డుల ద్వారా ప్రకటించాలి, అనంతపురం నగరంలోని మరవవంక వద్ద గతంలో ఉన్న రిక్వెస్ట్ స్టాప్ ను యధావిధిగా కొనసాగించాలి ,బస్టాండ్ లో కుటుంబ సభ్యులను వదిలి వెళ్ళడానికి వస్తున్న ద్విచక్ర వాహనాలకు కేటాయించిన ఉచిత స్టాండ్ ను మరింత విస్తృతపరచాలి , అనంతపురం నుండి గుత్తికి వెళ్లే సర్వీసులు నిబంధనల ప్రకారం గార్లదిన్నె పామిడి స్టాప్ లలో ఊరిలోకి వెళ్ళాలి కానీ అలా వెళ్లకుండా హైవేలో వెళ్తున్నారు అలా వెళ్తున్న వాహనాలను అరికట్టాలి వంటి అనేక సమస్యల పరిష్కారం కోరుతూ డిమాండ్ చేశారు. వినతిపత్రం పై స్పందించిన అధికారి సమస్యలను వెంటనే పరిష్కరిస్థామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివుడు,జిల్లా నాయకులు టివి రెడ్డి, కే. సుబ్బరాయుడు , కే.ఎల్.యన్. ప్రసాద్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలి..జిందం ప్రసాద్



జనసముద్రం న్యూస్ జమ్మికుంట ఆగస్టు 30: స్థానిక హుజురాబాద్ జమ్మికుంట ఏరియా పార్టీ ముఖ్య సమావేశం పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి పార్టీ జిల్లా నాయకులు జిందం ప్రసాద్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం .రేషన్ కార్డులు, కొత్త ఇండ్లు, పెంచిన పింఛన్లు, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం .కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, బీడీ వర్కర్స్ కార్మికుల, సమస్యలు తక్షణమే పరిష్కరించాలి అని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలి గ్రామాలకు నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలి అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ ,విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, రాజయ్య, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ లో రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే..

## - రుణమాఫీ అయిన బ్యాంకుల ద్వారా రైతులకు అందని పాస్ బుక్ లు




ఖానాపూర్ నియోజకవర్గం ( జన సముద్రం న్యూస్ )ఆగస్టు 30 ఇచ్చిన హామీ ప్రకారం రైతుల రుణమాఫీ కానీ వారి కోసం ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం దేవునిగూడ గ్రామ రైతు వేదికలో శుక్రవారం రుణమాఫీ పథకంలో రేషన్ కార్డు లేని రైతులకు కుటుంబ సభ్యుల ధృవీకరణ మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. రుణమాఫీ అయిన బ్యాంకుల ద్వారా నుండి కూడా రైతుల భూమి పాసుబుక్కులు కొన్ని బ్యాంకుల మేనేజర్లు రైతులకు ఇవ్వడం జరుగుతలేదు. జన్నారం మండల తాసిల్దార్ పూర్తి విచారణ జరిపి రైతుల భూమి ఒరిజినల్ పాస్ బుక్కులు ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. రేషన్ కార్డు లేని వారికి మాత్రమే ప్రస్తుతం సర్వే నిర్వహించి, ఆప్ లో లైవ్ ఫోటో తీసుకోవటం జరుగుతుందని ఆ గ్రామ వ్యవసాయ అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అక్రముల్ల, కిష్టపూర్, కామన్ పల్లి గ్రామ శివారు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసిన చింతూరు టీడీపీ మండల నాయకులు



జన సముద్రం న్యూస్ చింతూరు ఆగస్టు 30: అల్లూరి జిల్లా చింతూరు మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తెల్లం.దుర్గాప్రసాద్ ను గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియపరిచిన చింతూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తుర్రం.చిన్నముత్తయ్య తుర్రం.తమ్మయ్య తుర్రం. బాబురావు సవలం.రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు ,

# సింగర్ మేఘరాజ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 30 నార్నూర్ మండలంలోని గుంజాల గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసీ గాయకుడు మెస్రం మేఘరాజ్ గారి తల్లి సావిత్రిబాయి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు వారి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ముందుగా ఆదివాసీ సంప్రదాయ ప్రకారం నివాళులు అర్పించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

- బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే కఠిన చర్యలు
- భీమారంలో పలువురు దుకాణదారులకు 12 వేల రూపాయల జరిమానా విధింపు
- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు



జన సముద్రం న్యూస్ భీమారం: గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ పనులు చేపట్టాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం రోజున భీమారం గ్రామపంచాయతీ పరిధిలో ఆకస్మిక తనిఖీ చేశారు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తున్న లక్ష్మణ్ గ్యారేజ్ 4000 సంతోషిమాత ఆటో స్టోర్ 2000 శ్రీరామ ఫెర్టిలైజర్స్ 2000 శ్రీ లక్ష్మీ ఫెర్టిలైజర్స్ 2000 సంతోష్ కిరాణం 2000 లకు జరిమానా విధించారు డిపిఓ మాట్లాడుతూ ప్రజలు వ్యాపారులు గ్రామాల్లో రోడ్లపై బహిరంగ ప్రదేశాలలో చెత్త పారబోయొద్దని గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు అప్పుడు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయి అన్నారు ఆయన వెంట భీమారం ఎంపీ ఓ సతీష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి టి కృష్ణమూర్తి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ ఇసుక దందా కు అడ్డు అదుపు లేకుండా పోయింది.



కొడంగల్ మండల్ ఆగస్టు 30 జనసముద్రం న్యూస్. ఎస్పీ.గుల్షన్, ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షులు. అక్రమ ఇసుక దందా కు అడ్డ అదుపు లేకుండా పోయింది. అక్రమ ఇసుక వ్యాపారులు ఎత్తేచగా అర్ధరాత్రి వేళల్లో ఇసుకను కొడంగల్ మీదుగా తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతిరోజు ట్రాక్టర్లలో అర్ధరాత్రి సమయాల్లో ఫిల్టర్ ఇసుకతో పాటు వాగుల్లో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పట్టించుకోకపోవడం సరైంది కాదు. ఫిల్టర్ ఇసుకను గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో కొడంగల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం తరలించడం పరిపాటిగా మారింది. ఇసుక ట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా..రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ఎంఐఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తాం.

# గ్రామాల్లో వంద శాతం బిజెపి సభ్యత్వ నమోదుకు లక్ష్యం

గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదును వందశాతం చేసేందుకు లక్ష్యం పెట్టుకోవాలని, కామారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి రామాలయంలో పలు గ్రామాల బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ రావు మాట్లాడుతూ. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం, అదే రోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపు కోవాలని సూచించారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి తో ఎస్సీ రిజర్వేషన్ పై చర్చించిన తెలుగు రాష్ట్రాల రజక నాయకులు....

## - 11 రాష్ట్రాల ధోభీలను ఎస్సీ లో చేర్చి న్యాయం చేయాలి - గోపి రజక...





జనసముద్రం న్యూస్:(ఆగస్టు 30) హుజురాబాద్ ప్రతినిధి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ భవానిపురం సృజన చౌదరి బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి,ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ లను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,టీఎస్ & ఏపీ రజక విద్య సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవలూటి శంకర్,టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలపురం జలంధర్,జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు,పొతర్లంక వెంకటేశ్వర్లు. బీజేపి అధినాయకత్వంను ఒప్పించి రజకుల ఎస్సీ రిజర్వేషన్ పై పార్లమెంట్లో లేవనెత్తి మోడీ దృష్టికి తీసుకువెళ్లి ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల రజక కులస్తుల పక్షాన మాట్లాడలని కోరుతూ అన్ని వివరాలతో కూడిన మెమొరండాన్ని ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ఆంధ్ర,తెలంగాణలో రజక కులస్తులు ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని దానికి ప్రధాన కారణం ఎస్సిలో లేకపోవడమే అందుకు కారణమని, మిగతా 18 రాష్ట్రాల్లో ధోభీలు ఎస్సీలుగా ఉండటం చేత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు మాజీ ప్రధాని ఇందిరమ్మ 56/1984 ఆర్డినెన్స్ తీసుకొచ్చి ధోభీలను ఎస్సీ జాబితాలో కలిపినట్లే,మిగతా 11 రాష్ట్రాలను బిజెపి ప్రభుత్వం చొరవ తీసుకొని ఎస్సిలో చేరిస్తే రజక కులస్తులు బిజెపికి మద్దతుగా ఉంటారని ఈ సందర్భంగా వారన్నారు.ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ...త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ పార్టీ ఆఫీసుకు రజక కులస్తులను పిలిచి ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై చర్చించడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్ళ సంరక్షణ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర...

- సెప్టెంబర్ 2నుంచి 6వరకు జరిగే ఎస్ఎఫ్ఐ మోటర్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని పిలుపు..
- ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్.



దామరచర్ల మండలం.ఆగస్టు 30.(జనసముద్రం న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్ లలో సంరక్షణ మరియు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర కరపత్రం విడుదల చేశారు,అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుండి 6 వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లలో మరియు కస్తూరి పాఠశాలలు,గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర నిర్వహిస్తుందన్నారు, ఇట్టి పోరుయాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గం చందూరు లో ప్రారంభమై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు,ఎస్ఎఫ్ఐ పోరుయాత్రలో ముఖ్యంగా గత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ లలో ఉండే విద్యార్థులకు మరియు గురుకుల విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ యొక్క పోరుయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు,దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్న మాటలు నీటీ మూటలుగా మారిపోతున్నాయి గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి సంక్షేమరంగంపై సవతి తల్లి ప్రేమ చూపించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు రోజుకు 33 రూపాయల 55 పైసలతో మూడు పూటల భోజనం ఏ విధంగా సాధ్యమైతుందని అన్నారు,7వ.తరగతి లోపు విద్యార్థులకు నెలకు 850రూపాయాలు 8వతరగతి నుండి 10వతరగతి విద్యార్థులకు 1050రూపాయలతో నెల రోజులు ఏ విధంగా భోజనం సాధ్యం అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపట్ట బోయే మోటార్ సైకిల్ యాత్ర లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు,రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలో వున్నా 8250కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వున్న ఏకైక యూనివర్సిటీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కి అధిక నిధులు కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని యాత్ర జరుగుతుందని అన్నారు,నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని విద్యార్థులకు అండాగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వుంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అజయ్, విష్ణు, రాహుల్, గిరిధర్,వంశీ,తరుణ్,అక్షయ్,శిరీష,శ్రీజ,స్రవంతి,స్పందన, ప్రసన్న, నందిని తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై ద్వేషంతో..రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

## - మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్...



జనసముద్రం న్యూస్:(ఆగస్టు 30) హుజురాబాద్ ప్రతినిధి. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పంపులను ఆన్ చేస్తే మళ్లీ రైతులకు కేసీఆర్ పేరు గుర్తుకు వస్తుందని మోటార్లు ఆన్ చేయకుండా వదిలేస్తున్నారు.జూలై,ఆగస్టు మాసాల్లో రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలిశాయి.నేడు కూడా మేడిగడ్డ వద్ద 1.75లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా వెళ్లి సముద్రం పాలవుతున్నాయి.35వేల క్యూసెక్కుల నీళ్లు ప్రవాహం ఉన్నా కూడా మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకున్న కూడా కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లను ఎత్తిపోయవచ్చని నీటిపారుదల అధికారులే చెబుతున్నారు.వర్షాలు లేక కరీంనగర్ ఎల్ఎండి డ్యాం ఇప్పటి నిండలేదు.ప్రభుత్వం కనీసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోసి మధ్యమానేరులోకి ఎత్తిపోసి అక్కడి నుంచి ఎల్ ఎండిలోకి విడుదల చేస్తే,కాకతీయ కెనాల్ ద్వారా తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, ఎల్కతుర్తి, కమలాపూర్, హుజురాబాద్, వరంగల్, హన్మకొండ, తొర్రూర్ వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది.నీటి ఎత్తిపోతలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలి.తమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కొర్రీలు పెడితేనే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద నిర్మాణం చేయడం జరిగింది.కాళేశ్వరం రీ డిజైన్ చేసినప్పుడు కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ సమస్యలు తెలంగాణ కళ్ళతో చూస్తేనే అర్థం అవుతుంది.మేడిగడ్డ వద్ద నిత్యం నీటి ప్రవాహం ఉంటుంది కాబట్టి ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు అక్కడ బ్యారేజి నిర్మాణం చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లనే మధ్యమానేరు, లోయర్ మానేరు ఎండిపోతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెపల్లి పంపు హౌస్ ద్వారా నీళ్లు ఎత్తిపోతలను ప్రారంభించాలి.కన్నెపల్లి పంపులు ఆన్ చేసి లోయర్ మానేరు నింపితే సూర్యాపేట వరకు చెరువులు నింపే వీలుంటుంది.ఇరిగేషన్ అధికారులు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులకు లేఖలు రాసిన ఫలితం లేదని చెబుతున్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈ అంశంపై స్పందించాలి.ఎల్లంపల్లి ద్వారా నీళ్లను ఎత్తిపోసి లోయర్ మానేరు నింపాలి.నవంబర్ నెలలో వరి పొలాలకు నీళ్లు ఎక్కువ అవసరం ఉంటుంది.వెంటనే నీళ్లు విడుదల చేసి చెరువులు,కుంటలు నింపాలి.తెలంగాణ మంత్రులు, ఎంపీలు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారం కోసం మాట్లాడాలి.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పంతానికి పోయి నీళ్లు ఎత్తిపోయడం లేదు.యాసంగి పంటకు అసలు నీళ్లు వస్తాయో లేదో అని రైతులు ఆగం అవుతున్నారు.కేసీఆర్ కు పేరు ప్రతిష్ఠలు వస్తాయనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం(కన్నెపల్లి) పంపు హౌస్ మోటార్లు ఆన్ చేయడం లేదు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,మాజీ మేయర్ రవిందర్ సింగ్,బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్,మాజీ జడ్పీటీసి శేఖర్ గౌడ్,కే డి డి సి సి డైరెక్టర్ దేవేందర్ రెడ్డి,జక్కుల నాగరాజు యాదవ్,అశోక్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కారంపై పోరాడే కేంద్రాలుగా ఉపయోగపడతాయి

- ఎర్రజెండా రాజ్యంలోనే ప్రజల బతుకులు మారుతాయి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం








యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి:-కమ్యూనిస్టు కార్యాలయాలు రైతుల,వ్యవసాయ కూలీల,కార్మికుల,పేదల బతుకుల మార్పు కోసం,వారి హక్కుల కోసం పోరాడే కేంద్రాలుగా ఉపయోగపడతాయని ఎర్రజెండా రాజ్యంలోనే ప్రజల బతుకులలో మార్పు వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తెలియజేసినారు.శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం ఫిలాయిపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కళ్ళెం వీరారెడ్డి స్మారక భవనం (సిపిఎం కార్యాలయం) ను తమ్మినేని వీరభద్రం ప్రారంభోత్సవం చేసినారు.ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసేదే కమ్యూనిస్టులేనని అన్నారు. పాలకులు ప్రజలకు అందించవలసిన విద్య,వైద్యం సరిగా ఇవ్వకపోవడంతో అనేకమంది పేదలు నిరుపేదలు సబండ వర్గాలు కార్పొరేట్ విద్యా, వైద్యం పొందలేక విద్యకు దూరమవుతూ వైద్యం పొందకా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఎర్ర జెండా నీడన పరిపాలన జరుగుతున్న దేశాలతో విద్య వైద్యం ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని తెలియజేశారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా లాభాలు వచ్చే రంగాలను అప్పజెప్తూ నిరుద్యోగుల పుట్టలు కొడుతూ ప్రజల బతుకులతో కులం పేరుతో మతం పేరుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.ఆనాడు కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ పోరాటము మొదలుకొని నేటి వరకు దున్నేవాడికి భూమి కావాలని వేలాదికరాల భూములను పేదలకు పంచారని తెలియజేశారు. గత ప్రభుత్వం పేదలకు,దళితులకు మూడెకరాల భూమి అమలు చేస్తానని చెప్పి చేయలేదని ఈ ప్రభుత్వము భూములను అక్రమించుకున్న వారి నుండి హైడ్రా పేరుతో భూములను తిరిగి తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని దీనితో ఆగకుండా ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో ఆ భూములన్నీ భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.ఇంకా దేశంలో రాష్ట్రంలో సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని దాడులు దౌర్జన్యాలు కూడా నీటికి కొనసాగుతున్నాయని వేదన వెలిబుచ్చారు.అసమానతలు లేని రాజ్యం కోసం మనమందరము పాటుపడాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలని అన్నారు.కాంగ్రెస్ అనుసరించే విధానాల్లో లోపాలుంటే ఎత్తిచూపుతామని,ప్రజలకు నష్టం చేస్తే ఉద్యమిస్తామని,పేదల తరపున రైతుల తరపున కార్మికుల కర్షకుల పక్షాన నిరంతరం ఎర్రజెండా చేతబట్టి పోరాడుతామని తమ్మినేని వీరభద్రం తెలియజేశారు.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కామ్రేడ్ కళ్లెం వీరారెడ్డి భూమికోసం,భుక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన గొప్ప నాయకుడని వారి స్ఫూర్తిని ఈనాటి యువతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఆనాడు దొరలకు జాగిర్దారులకు వ్యతిరేకంగా దున్నివాడికి భూమి కావాలని,వెట్టి చాకిరి పోవాలని, కులవివక్ష పోవాలని పెద్ద ఎత్తున ఈ ప్రాంత సాయిధ పోరాట అమరవీరులు పోరాడినారని తెలియజేశారు. వీరారెడ్డి గారు విద్య కోసం పాఠశాల ప్రారంభించి అందరికీ విద్యను అందించారని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తెచ్చారని తెలియజేశారు.గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలందరికీ ఆనాడు 250 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను సాగు భూమి కోసం,ఇండ్ల స్థలాలు కోసం పంచారని,గ్రామంలో 20 సంవత్సరాల సిపిఎం పాలనలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపారని,కూలీ,భూమి,ఉపాధి,రైతాంగ సమస్యలపై రాజీ లేని పోరాటాలు నడిపిన చరిత్ర ఈ ప్రాంత సిపిఎం ఉన్నదని,ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా పక్షాన పేదలంతా నిలబడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జంగారెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు,మేక అశోక్ రెడ్డి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,గడ్డం వెంకటేష్,బొడ్డుపల్లి వెంకటేష్,వనం ఉపేందర్,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,అందెల జ్యోతి,కోట రామచంద్రారెడ్డి,ప్రసాదం విష్ణు,బీబీనగర్ సిపిఎం మండల కార్యదర్శి దాడి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,మండల నాయకులు నోముల కృష్ణారెడ్డి,లాలయ్య,కొటా రమేష్,కంజర్ల అశోక్,అందేల యాదయ్య,అందాల అశోక్,చుక్క రవి,పగిళ్ల మల్లారెడ్డి,పగిళ్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



వెల్దండ,ఆగస్టు,31(జనసముద్రం న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్మాణ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు,శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులు ప్రస్తుతం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామపంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణం పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కాంట్రాక్టర్ ల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్ల విస్తరణ, అండర్ డ్రెయినేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు 4 లైన్స్ రోడ్డు, విద్యుద్ధీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు,అదేవిధంగా వంగూరు మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి డబల్ రోడ్డు విస్తీర్ణ పనులకు సంబంధించిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి అయ్యేలా పనులు ప్రారంభించాలని, కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.,ఈ పనులన్నీ అక్టోబర్ దసరా పండుగలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి దసరా రోజు వస్తుండటంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అందుకు అనుగుణంగా గ్రామంలో కొనసాగుతున్న నిర్మాణ వనులన్నీ పూర్తిచేయాలన్నారు,అంతకుముందు కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న గుడ్లు బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే గుడ్లు చిన్న పరిమాణంలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడికి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, వివిధ శాఖల అధికారులు వంగూరు మాజీ జెడ్పిటిసి కెవియన్ రెడ్డి, ఎనుముల వేమారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి కార్యక్రమం నిధులు ఎక్కడ...? : సామాజిక కార్యకర్త కర్నె రవి.

- శివాలింగపురం ప్రాథమిక పాఠశాల ఆవరణం పాములు ,తేళ్ల నిలయం .
- ఉన్న ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో బదిలీలు.



జన సముద్రం న్యూస్ ,మణుగూరు, ఆగస్టు 30. మణుగూరు మండలం లో గల మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగపురం ప్రాథమిక పాఠశాల లో బాలురకు టాయిలెట్స్ ,మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాల లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా టాయిలెట్స్ మరుగుదొడ్లు లేక అనేక అవస్థలు పడుతున్నారు అంటే అతిశయోక్తి లేదు. మన ఊరు - మన బడి కార్యక్రమం కింద అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారం ప్రభుత్వం ఎన్ని నిధులు మంజూరు చేసిన కూడా ఏ ఒక్క అభివృద్ధి పనులు మాత్రం జరగడం లేదని సామాజిక కార్యకర్త కర్నె రవి ఆరోపించారు.మన ఊరు - మన బడి కార్యక్రమం కింద మంజూరైన నిధులన్నీ ఎక్కడ పెడతున్నరు అని ప్రశ్నల వర్షం కురిపించారు. పాఠశాలలో తగినంత విద్యార్థులు ఉన్న విద్యార్థులకు తగిన%శీ%తంగా ఉపాధ్యాయులు లేరు అనేది అక్షర సత్యం.ఉన్న ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో జూలూరుపాడు బదిలీ చేశారు అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని కర్నె రవి తెలిపారు. పాఠశాలకు చుట్టూ పిచ్చి చెట్లు , ముళ్ళ పొదలు , పాములు, తెల్లు వంటివి తిరుగుతున్న అధికారులు మాత్రం అంటీ అంతనట్లుగా ఉన్నారు. పాఠశాలకు మన ఊరు - మన బడి కార్యక్రమం కింద మంజూరైన నిధులన్నీ ఖర్చు చేయకుండా పక్కదారి పట్టిస్తూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు శివలింగపురం ప్రాథమిక పాఠశాల పరిస్థితి ఉందని సామాజిక కార్యకర్త కర్నె రవి తీవ్ర ఆరోపణలు చేశారు.

# ఉట్నూరులో నిర్వహించే ఎడ్ల పొలాల అమావాస్య జాతర ఉత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే గడ్డం వివేక్



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 ఉట్నూర్ లో నిర్వహించే ఏడ్ల పొలాల అమావాస్య జాతర ఉత్సవాల పోస్టర్లను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే గడ్డం వివేక్ మంచిర్యాలలోని తన నివాసంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ వెంకటేష్ మాట్లాడుతూ తేదీ 1-09-2024.జరుపుకొనే ఏడ్ల పొలాల అమావాస్య ఉత్సవాలకు నేతకానీ కుల బంధావులు. అధిక సంఖ్యలో పాలుగోనలని పిలుపునివ్వడం జరిగినది.ఈ పండుగ తెలంగాణ రాష్టం లోని నేతకానీ కులస్తులకు ఎంతో ప్రతిష్టతా సంప్రదాయం, సంస్కృతి, తాత ముత్తాతలనుండి వస్తున్నటువంటి ఏడ్ల పొలాల పండుగను. నేతకానీ గ్రామాలలో అత్యంత వైభవంగా జరుపుకోవాలి. కుల సంప్రదాయాలను. మర్చి పోకుండా ఉండుటం కొరకు . మన కుల ఆచారం మారకుండా ఉండుటకొరకు. ఉత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ పండుగను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలి. రెండు రోజులు సెలవులు ఇవ్వాలనికోరారు. ఈ కార్యక్రంలో. వ్యవస్థాపక అధ్యక్షులు. కొత్తపెల్లి గంగేష్. రాష్ట్ర ప్రధానకార్యదర్శి. దూల్లే వెంకటేష్. రాష్ట్ర నాయకులు. బోర్లాకుంట దుర్గయ్య. చంద్రపాల్, నేతకాని సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ పంపరి భాస్కర్ - ప్రేమలతల వివాహం సి హెచ్ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఎన్ఎఫ్సి నగర్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ & పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్,నాయకులు ఎరుకల సుదర్శన్ గౌడ్,కోట్ల పెంటేష్,మంచాల రాజేశ్వర్ (చిట్టి) తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



జనసముద్రం చిన్నంబావి / ఆగస్టు 30 చిన్నంబావి మండలం చిన్నదగడ గ్రామానికి చెందిన చింతల శ్రీనివాస్ వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించుకున్న నూతన గృహప్రవేశ వేడుకకు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.చంద్రశేఖర్ యాదవ్ హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి చింతల శ్రీనివాస్ దంపతులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి.ఏ శ్రీను,శంకర్, బాలకృష్ణ, చింతల శ్రీను,కురువ రవి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల సీజ్

- ఎస్సై అభిలాష్ వెల్లడి

జనసముద్రం న్యూస్, కోహెడ, ఆగస్టు 30: (కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వింజపల్లి, బస్వాపూర్ గ్రామంలోని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై పి అభిలాష్ తెలిపారు. మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన గికురు శంకర్ , గర్రెపల్లి శ్రావన్, తమ బొలెరో వాహనంలో ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా, దొంగతనంగా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారము మేరకు కాపు కాసి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. అలాగే బస్వాపూర్ గ్రామంలో చామంతుల తిరుపతి తన ట్రాక్టర్లో మోయాతుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా, దొంగతనంగా తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# పేదల ఇండ్లు కూల్చడం తగవు కాదు



వెల్దండ,ఆగస్టు,31(జనసముద్రం న్యూస్) వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువ నాయకులు పోలే అశోక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చివేయడం తెలంగాణ ప్రభుత్వం తగదు అని అన్నారు ఎలాంటి సమాచారం లేకుండా 75 ఇండ్లు కూలగొట్టడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు అందులో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వాళ్లే ఉన్నారు ఇది కరెక్ట్ నిర్ణయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారు అని ఈ సందర్భంగా తెలియజేశారు

# ముచ్చర్ల క్రాస్ రోడ్ లో సమీకృత గురుకులం ఏర్పాటు చేయాలి



కామేపల్లి జనసముద్రం ఆగస్టు 30: ముచ్చర్ల క్రాస్ రోడ్ లో సమీకృత గురుకులం ఏర్పాటు చేయాలనీ తెలుగు దేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, జిల్లా నాయకులు కర్నాటి అశ్వని కుమార్ డిమాండ్ చేశారు. కామేపల్లి లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 30 సమీకృత గురుకులాలలో ఒకదానిని కామేపల్లి, కారేపల్లి, ఏన్కూర్ మరియు రఘునాధపాలెం మండలాలకు కలిపి ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యంత వెనుక బడిన ప్రాంతమైన కామేపల్లి కారేపల్లి ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతాన్ని అధికారంలో ఉన్న ఏ మంత్రి కూడా సరిగా పట్టించుకోలేదన్నారు . సగటు మనిషి తలసరి ఆదాయం కూడా జిల్లాలోని మిగతా ప్రాంతాలు వారి కన్నా చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. తరతరాలుగా వివక్షకు గురవుతున్న ఈ ప్రాంతానికి ఈ సమీకృత గురుకులాన్ని కేటాయించి పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# సగం రుణమాఫీ కూడా కాలేదు

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ప్రజలను తప్పుదోవ పట్టించడానికి హైడ్రా



జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి (ఆగస్టు 30): రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి హైడ్రాను తెరపైకి తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మహేశ్వరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎంత మంది రైతులు రుణం తీసుకున్నారు, ఎంతమందికి రుణమాఫీ అయిందో వారి జాబితా వ్యవసాయ శాఖ దగ్గర లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా ఆ మొత్తాన్ని రుణమాఫీకి మళ్లించారని రైతులందరూ తిరగబడి రోడెక్కకముందే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వ్యవస్థ నిధులు లేక చేతికిల వడిందని గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని పారిశుద్ధ్యం పడక వేసిందన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రేషన్ కార్డుల దందా మొదలుపెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జైన్ పాన్ మహల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జర్నలిస్ట్ షానూర్ బాబా




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో బస్టాండ్ ఎదురుగా నూతనంగా జైన్ పాన్ మహల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు,మైనార్టీ సేవా సంఘం అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.అనంతరం జైన్ పాన్ మహల్ యజమాని అయిన మొహమ్మద్ అహ్మద్ (బబ్బు) కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్,మైనార్టీ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాజా ఫసిఒద్దీన్,జాకీర్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగనుంది.మొత్తం 14 ఎజెండా అంశాలను తీర్మానానికి ప్రవేశపెట్టనున్నారు.ఇంకుడు గుంతల నిర్మాణానికి నిధుల కేటాయింపు,గణేష్ నిమజ్జనానికి భువనగిరి,రాయగిరి చెరువుల వద్ద ఏర్పాట్లు,వార్డులో విద్యుత్ లైట్లు,ఇతర ఖర్చులు తదితర అంశాలు ఆమోదం పొందాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి తెలిపారు.

## తనిఖీలు చేయడానికి వచ్చారా.... కాఫీలు తాగడానికి వచ్చారా...? : సామాజిక కార్యకర్త కర్నె రవి.

- తు తు మాత్రంగా తనిఖీలు నిర్వహించన డిఎంహెచ్వో.
- ప్రవేట్ హాస్పిటల్స్, మెడికల్ షాపు లదే ఇష్ట రాజ్యం.




జన సముద్రం న్యూస్ ,మణుగూరు ,ఆగస్టు 30. సామాజిక కార్యకర్త కర్నె రవి ఇచ్చిన పిర్యాదు మేరకు నేడు మణుగూరు పట్టణం లో డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . తనిఖీల కంటే ప్రవైట్ హాస్పటల్, మెడికల్ షాపు లలో తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి కాఫీ, టీ లు తాగడానికి వచ్చారా అని సామాజిక కార్యకర్త కర్నె రవి తీవ్రంగా విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో పెద ప్రజల రక్తాన్ని కొన్ని హాస్పిటల్స్, మెడికల్ షాప్స్, రక్త పరీక్ష కేంద్రాలు పేదవాడి రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటే అధికారులు ఏ మాత్రం పట్టించుకునే దాఖలాలు లేవు అని తెలిపారు. శుక్రవారం వచ్చి ఏదో మొక్కు బడిగా ఒక్క రక్త పరీక్ష కేంద్రాన్ని సీజ్ చేశారు అంతే తప్పా పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. అనుమతులు లేని మందులు ఎన్నో వాడుతున్నట్లు వాటి పై కనీస చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని కర్నె రవి తెలిపారు.

## పొలాల అమావాస్య ఉత్సవాల పోస్టర్ విడుదల చేసిన చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే : వివేక్



ఖానాపూర్ నియోజకవర్గం(జన సముద్రం న్యూస్) ఆగస్టు 30 ఖానాపూర్ నియోజకవర్గంలో ని ఉట్నూరులో సెప్టెంబర్ 1న జరుపుకునే పొలాల అమావాస్య ఉత్సవాలుకు నేతకానీ కుల బంధావులు. అధిక సంఖ్యలో పాలుగోనలని పిలుపునివ్వడం జరిగినది. ఈ పండుగ తెలంగాణ రాష్టం లోని నేతకానీ /మహర్ కులస్తులకు ఎంతో ప్రతుష్టత. సంప్రదాయం. సంస్కృతి.. తాత ముత్తాతలనుండి. వస్తున్నటువంటి మన పండుగ. ఏడ్ల పొలాల పండుగను. నేతకానీ గ్రామములలో. అత్యంత వైభవంగా జరువుకోవాలి. కుల సంప్రదాయాలను. మర్చి పోకుండా ఉండుటం కొరకు . మన కుల హచారం మార్చకుండా ఉండుటకొరకు.. ఉత్సవాలు నిర్వాయించుకోవడం. జరుగు తున్నది. ఈ పండుగను ప్రభుత్వం నిర్వాయించాలి. రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. ఈ కార్యక్రంలో. వ్యవస్థాపక అధ్యక్షులు. కొత్తపెల్లి గంగేష్. రాష్ట్ర ప్రధానకార్యదర్శి. దూల్లే వెంకటేష్. రాష్ట్ర నాయకులు. బోర్లాకుంట దుర్గయ్య. చంద్రపాల్..

## జిల్లాలో హైడ్రా'ను అమలు చేయించండి

- రాష్ట్ర ఇరిగేషన్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ను కోరిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



జన సముద్రం జిల్లా ప్రతినిధి:– జల వనరుల ఆక్రమణలను తొలగించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రాను యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా అమలు చేయాలని వాటి ద్వారా అక్రమాలకు గురైన చెరువులను రక్షించాలని భువనగిరి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాష్ట్ర ఇరిగేషన్ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో జరిగిన భువనగిరి పార్లమెంట్ పరిధిలోని కాలువ పనుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం ద్వారా కోరారు. అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ, ప్రభుత్వ స్థలాలను కాపడుతున్న హైడ్రా పనితీరు చాలా బాగుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, హైడ్రాను ఏర్పాటు చేసినందుకు ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. భవిష్యత్ తరాల కోసం, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, చెరువులు, కుంటలు కబ్జా కాకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం తోపాటు నియోజకవర్గాల్లోని ఉన్న అన్ని గ్రామాల్లో హైడ్రాను ఏర్పాటు చేయాలని ఆ సందర్భంగా ఆయన కోరారు.

## పెనుకుల తిరుపతిని పరామర్శించిన రాష్ట్ర కళాకారుల వేదిక సభ్యులు..




చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 30 కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన రంగస్థల కళాకారులు,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి నాయనమ్మ పెనుకుల ఓదేవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక కళాకారులు పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బొల్లా కొమురెల్లి మాట్లాడుతూ మృతురాలు ఓదవ్వ 90సంవత్సరాలు బతకడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కళాకారులు సమాజ భివృద్ధికి పాటుపడతారని,నాటికలలు మరుగున పడిపోకుండా నేటి తరానికి వివరించడం జరుగుతుందని చెప్పారు. కళాకారుల ఐక్యవేదిక ద్వారా సంఘంలోని ప్రతి కళాకారుల పట్ల అంకితభావంతో పనిచేయడం జరుగుతుందని వివరించారు. సంఘంలోని కళాకారులకు ఏ ఆపద కలిగిన,శుభం జరిగిన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,రాష్ట్ర కోశాధికారి తాళ్లపల్లి సంపత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అందే స్వామి,రాష్ట్ర సహాయ కార్యదర్శి అన్నాడి మల్లారెడ్డి, జిల్లా నాయకులు పడాల సత్తన్న, కలువల చంద్రారెడ్డి, నర్సింగోజు రవీంద్ర చారి,దుడ్డేల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని

- సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరెడ్డి



కామేపల్లి జన సముద్రం ఆగస్టు 30 : త్వరలో ప్రారంభం కానున్న గణేష్ వేడుకలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై..కామేపల్లి ఇన్స్పెక్టర్ సాయికుమార్ అధ్యక్షతన కామేపల్లి గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో కారేపల్లి సర్కిల్ సీఐ తిరుపతి రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.గణేష్ మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని.. సీఐ స్పష్టం చేశారు. గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని.. రాత్రి సమయంలో కనీసం ముగ్గురు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వొద్దని సీఐ సూచించారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని.. ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నువ్వుద్దిన్ కానిస్టేబుల్ నవీన్ రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దేవుళ్ళ రామకృష్ణ , సిరిపూరపు రవి తదితరులు పాల్గొన్నారు.

## మూడవత్ శంకర్ కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



జనసముద్రం చిన్నంబావి/ ఆగస్టు30 కోడేరు మండలం కర్రెన్న బండ తండ గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ మూడవత్ చిట్టెమ్మ – శంకర్ ఆహ్వానం మేరకు వారి కుమారుడైన శ్రీకాంత్ వివాహానికి కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. నూతన దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకలు రాములు, చందు, హనుమంతు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు..కార్యకర్తలు.. తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ పాఠశాలకు ఎంపిక




జన సముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి–సుమశ్రీ దంపతుల కుమారుడు దుర్గం అద్రిక్ ద్రోణ జైపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు చదువు ఆటలలో ముందుండే అద్రిక్ ద్రోణ ప్రతిభను గుర్తించిన పాఠశాల పి ఈ డి సంతోష్ ప్రత్యక్ష శిక్షణలో ములుగు జిల్లాలోని ఏటూరునాగారం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల క్రీడల పాఠశాలకు ఎంపిక ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో మరియు ఆటలలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవంతి ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ నరేష్ వెంకటేష్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రివర్యులు ఘనంగా స్వాగతం పలికిన సేవదళ్ నాయకులు....



జనసముద్రం జిల్లా ప్రతినిధి: భువనగిరి పట్టణం నందు ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు ఇట్టి కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గారు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విచ్చేసిన సందర్భంగా వారికి గౌరవ మర్యాదగా యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ స్వాగతం పలికారు మరియు టౌన్ సేవాదాల అధ్యక్షులు డాకూర్ సురేష్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వజీత్ నరసింహ ఒరే వేషాల ఉమేష్ శనగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్సి జిల్లా సొసైటీ సమావేశం



జన సముద్రం న్యూస్, ఆగస్టు 30 (భద్రాచలం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సిఎస్సి సొసైటీ సమావేశంలో భాగంగా సొసైటీ సర్టిఫికెట్ ఆవిష్కరణ, సభ్యుల నమోదు కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం లేబర్ ఆఫీసర్ పాల్గొని సిఐసి సొసైటీలో ఉపయోగాలు, కేంద్ర ప్రభుత్వ సర్వీసులు గ్రామాల్లో చేరేందుకు సిఎస్సి విఎల్లు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ టెన్ సిఎసి సి బృందాలు పాల్గొన్నాయి.

## దుకాణంలో నిత్యవసర సరుకులు దోచుకెళ్లిన దుండగులు

పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామం లో రోడ్డు ప్రక్కనే ఉన్న ఓ దుకాణంలో దొంగతనం జరిగింది. దుండగులు అర్ధరాత్రి సమయంలో దుకాణం వెనుక వైపు ఉన్న రేకులు ధ్వంసం చేసి దుకాణంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అక్కడ ఉన్న 80 వేల నిత్యవసర సామాగ్రిని దొంగలు ఎత్తుకుపోయారని బాధితుడు వికలాంగుడైన తలారి గంగప్ప వాపోయారు. శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆస్థాన పురోహితుని వెంటనే నియమించండి.



జనసముద్రం ఆగస్టు 30 బ్యూరో చీఫ్ టి జి ,ఏపీ. దక్షిణ అయోధ్యగా వెలుగొందుతున్న భద్రాచలం రామాలయం భక్త రామదాసు గారి కాలం నుండి లక్షలాదిమంది భక్తులచే పూజ లందుకుంటున్నది. రామాయణంలో వశిష్టునికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితునికి అంతే ప్రాధాన్యం ఉన్నది. రామాలయంలో ఎప్పుడు ఏ ఉత్సవాలు నిర్వహించాలో ఆస్థాన పురోహితులే నిర్ణయించే విధానం భద్రాచలం రామాలయంలో అనాదిగా వస్తున్నది. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిదేవస్థానంలో ఆస్థాన పురోహితులు పదవీ విరమణ చేసి రెండు సంవత్సరాలు దాటినది. అత్యంత ప్రాధాన్యమైన ఈ పోస్టునువెనువెంటనే నియమించాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు నియమించకపోవడం అనేక సందేహాలకు, విమర్శలకు తావిస్తోంది. గతంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఆస్థాన పండితులు పదవీ విరమణ మరొక నాలుగు నెలలలో చేస్తారనగా ఆ పోస్టు ప్రాధాన్యం గుర్తించి ముందుగానే నియామకం జరిగినట్లు గా తెలిసింది. గత పదేళ్లుగా భద్రాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకం జరగకపోవడంతో కేవలం ఒకరిద్దరి పెత్తనంతో ఆస్థాన పురోహితుని నియామకం జరగలేదని తెలుస్తోంది. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పాటయినప్పటికీ కనీసం ఇప్పటికైనా ఆస్థాన పురోహితుని పోస్టు నియమించకపోవడం పట్ల బ్రాహ్మణ పురోహిత సంఘాలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. దేవాదాయ శాఖామాత్యులు గౌ.శ్రీ కొండా. సురేఖ గారు ఈ విషయంలో స్పందించి భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితుని పోస్ట్ వెంటనే ఫిలప్ చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ దేవాదాయ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవం

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం దినపత్రిక ఉప్పల్ ప్రతినిధి:– ఉప్పల్ మున్సిపల్ పరిధిలో జరిగిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని ఆంజనేయస్వామి వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పి. దేవేందర్ రెడ్డి, ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి,దేవాలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ముదిరెడ్డి అనసూర్యమ్మ మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు..

- నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా పనిచేసిన అనసూర్యమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి...
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ చెరుపల్లి సీతారాములు..





జనసముద్రం న్యూస్//మునగాల ప్రతినిధి //ఆగస్టు 30 నమ్మిన సిద్ధాంతం కోసం తన తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ ముదిరెడ్డి అనసూయమ్మ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. ఈరోజు మునగాల మండలం నర్సింలగూడెం గ్రామంలో జరిగిన ముదిరెడ్డి అనసూర్యమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఆయన హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహులగూడెం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన దాంట్లో అనసూయమ్మ కుటుంబం చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. గ్రామంలో అరాచక కాంగ్రెస్ పార్టీ దాడులను దౌర్జన్యాలను ఎదుర్కొంటూ పార్టీ ఎదుగుదల కోసం అనసూయమ్మ కృషి చేశారని అన్నారు. తన ఇద్దరు కుమారులు కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి దారుణ హత్యకు గురైన బెదరకుండా ధైర్యంతో నిలబడి కమ్యూనిస్టు పార్టీని నిలబెట్టి కార్యకర్తలను కాపాడటంలో అనసూర్యమ్మ కీలకపాత్ర పోషించారని అన్నారు. నేటికీ అనసూయమ్మ చూపిన బాటలో మిగతా కుటుంబ సభ్యులకు కూడా అదే ఎర్రజెండా నీడలో పనిచేయడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలు వేగంగా మారుతూ కుటుంబ సభ్యుల్లో వేరువేరు పార్టీలో పని చేస్తున్నటువంటి ఈ రోజుల్లో కూడా సిపిఎం పార్టీ సిద్ధాంతం పట్ల అచంచలమైన విశ్వాసంతో పార్టీ కోసం కుటుంబ సభ్యులు పనిచేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అనసూయమ్మ భౌతికంగా దూరమైన వారి ఆశయాల సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అనసూర్యమ్మ మరణం పట్ల వారి కుటుంబానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మునగాల పరగణాలు కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న నర్సింహులగూడెం గ్రామంలో పార్టీ కార్యకర్తలను కాపాడటంలో తన భర్త రంగారెడ్డి అడుగుజాడల్లో పనిచేయడం లో అనసూయమ్మ ముందు భాగంలో ఉందన్నారు. అనేకమంది కార్యకర్తలపై ప్రత్యర్థి పార్టీల నాయకులు దాడులు దౌర్జన్యాలు చేస్తూ అక్రమ కేసులు బనాయించిన వాటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొన్న దీశాలి అనసూయమ్మని తెలిపారు. గ్రామంలో జరిగిన అనేక ప్రజా పోరాటాలలో సిపిఎం పార్టీ కార్యక్రమాలలో అనసూర్యమ్మ పాత్ర మరువలేనిదని వారి ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పల్లె వెంకటరెడ్డి,వట్టెపు సైదులు,మిట్టగడుపుల ముత్యాలు సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి,నాయకులు పొశనబోయిన హుస్సేన్,శీలం శ్రీను,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం షేక్ సైదా స్టాలిన్ రెడ్డి తుమ్మల సతీష్ శాఖా కార్యదర్శి మారం వెంకటరెడ్డి మండల నాయకులు వెంకటరెడ్డి శాఖ నాయకులు ఉదయమ్మ, అబ్రహం,వెంకన్న,అచ్చయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ ట్రైనింగ్ కానిస్టేబుల్ ఆత్మహత్య.



ఆగస్టు30 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పాలకుర్ల ఆంజనేయులు హైదరాబాదులోని గోషామహల్ పోలీస్ శిక్షణ కేంద్రంలో కానిస్టేబుల్ గా శిక్షణ పొందుతూ కృష్ణాష్టమి సందర్భంగా సెలవు పై ఇంటికి వచ్చాడు గత కొంతకాలంగా ఆంజనేయులు యొక్క మానసిక పరిస్థితి సరిగ్గా లేనందున, తనకు గుబులు గుబులుగా ఉంది అంటూ తాను చనిపోతానని అతని కుటుంబ సభ్యులతో అంటుండేవాడు అని, అతని మరణం పట్ల మాకు ఎలాంటి అనుమానం లేదని, మానసిక పరిస్థితి సరిగ్గా లేనందున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని తండ్రి పాలకుర్ల సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా చింతపల్లి మండలం ఎస్సై బి యాదయ్య తెలియజేశారు

# సాగునీటి కాలువల పనులపై పార్లమెంట్ సమీక్ష సమావేశసం.

- తాగునీటి కాలువలను పరిశీలన....
- ఉత్తంకుమార్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మంత్రివర్యులుఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...




జన సముద్రం జిల్లా ప్రతినిధి: భువనగిరి పార్లమెంట్ స్థాయి సాగునేటి కాల్వల పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశానికి హెలికాప్టర్ లో భువనగిరికి విచ్చేసిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు అనంతరం రోడ్డు మార్గం ద్వారా భువనగిరి మండలం అనాజిపురం శివారులోని బునాధిగాని కాల్వ వద్దకు చేరుకొని కాల్వను పరిశీలించి, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,బీర్ల అయిలయ్య మందుల శామ్యూల్ వేముల వీరేషం ,మల్ రెడ్డి రంగా రెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి ,భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గోన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి (నీటిపారుదల శాఖ మంత్రి ) కామెంట్స్ : నా శక్తి మేరకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తా.. లక్షకోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన కాళేశ్వర ప్రాజెక్ట కూలిపోవడం ప్రశ్నార్ధకం..మెడిగడ్డ ,సుందిళ్ళ బ్యారేజీల భవిష్యత్తు ప్రశ్నార్ధకం.. గందమల్ల ప్రాజెక్టును మంజూరు చేసి పూర్తి చేస్తా.. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి పార్లమెంట్ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తా.. బునియాదిగాని ,పిల్లయిపల్లి, దర్మారెడ్డి పల్లి కాలువలకు ఎన్ని నిధులైన ఖర్చు చేసి పూర్తి చేస్తాం దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి సోనియాగాంధీ ప్రారంభిస్తాం..

# పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మోట సత్తయ్య పదవీ విరమణ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..



జన సముద్రం జిల్లా ప్రతినిధి:- చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి 15,వ వార్డులో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తూ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నడిపించే విధంగా చక్కదిద్ది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చదువు నేర్పినటువంటి తెలుగు ఉపాధ్యాయుడు శ్రీ మోట సత్తయ్య ఈ రోజు పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ మరియు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని సత్తయ్య చేసినటువంటి సేవలను కొనియాడారు తదనంతరం సత్తయ్య గారిని ఆయన సతీమణి సుజాత గారిని శాలువతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచారి,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ శ్రీమతి ఉబ్బు వరమ్మ వెంకటయ్య, బండమీద మల్లేష్,అంతటి విజయలక్ష్మి బాలరాజు, కొయ్యడ సైదులు, బొడిగె బాలకృష్ణ, మరియు రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మోగదాల రమేష్,పాశం సంజయ్ బాబు, రావుల స్వామి, కొండూరు వెంకన్న,పందుల రాజేష్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలి.

- జిల్లా ప్రధాన కార్యదర్శి .ప్రగతిశీల మహిళా సంఘం.( పిఓడబ్ల్యూ) కె లక్ష్మి




ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 30 ఖానాపూర్ నియోజకవర్గంలోని నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం.( పి ఓ డబ్ల్యు)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,పి ఓ డబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో గల ప్రయాణ ప్రగనం ముందర ధర్నా చేసి , సంతకాల సేకరణ చేసి బస్ స్టేషన్ మేనేజర్ గారికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా, ప్రగతిశీల మహిళా సంఘం .(పి ఓ డబ్ల్యు )జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు రాకపోకలు కొనసాగిస్తున్నారని ,దీనివల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో,బస్సులు కొరత ఏర్పడడంతో ఉన్నబస్సుల్లో కిక్కిరిసిపోయిన జనంతో తల్లడిల్లి, ఊపిరి ఆడక సొమ్మసిల్లి పోతున్నారని, వృద్ధులు , వికాలాంగులు, చంటిపిల్ల తల్లులు ,పురుషులు బస్సుల్లో ఎక్కువ రద్దీ ఉండడంతో సీట్లు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,కొన్ని సందర్భంలో సీట్ల కోసం కొట్టుకునే పరిస్థితి ఉందని చివరికి ఆర్టీసీ ఉద్యోగులపై కూడా అసభ్యకరమైన మాటలు, దాడులు కూడా జరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కు ముందు రోజుకు సగటున 45 లక్షల ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు సగటున 55 లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వీటికి సరిపడా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సులు కూడా ఆపడం లేదని అన్నారు. బస్సులు లేకపోవడంతో ఉన్న బస్సులో ప్రయాణీకులు,170 మంది ఏకడంతో బస్సు టైర్ సైతం ఊడిపోయాయని ప్రమాదలు జరుగుతున్నాయని నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలు కూడా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగుల మీద పని భారం, పడుతుంది .ఎక్కువ ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఉన్న బస్సుల్లో కూడా కెపాసిటీ, పరిమితికి మించి ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఊపిరాడని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. వెంటనే కొత్త బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఆదుకోవాలని ఆర్టీసీలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న, గంగామణి, లక్ష్మి , కవిత, విజయ ,వసంత, తశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు వర్క్ షాప్



ఆగస్ట 30 (జననముద్రంన్యూస్ చింతపల్లి) భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ బిజెపి మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేశ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా జరిగే భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అంతా కష్టపడి పని చేసి ప్రతి బూతులో కనీసం 200 మందిని సభ్యులుగా చేర్పించాలని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి బూతు, ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను సభ్యులుగా నమోదు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో.బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి వెన్నమ్ శేఖర్ ,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు క్రాంతి రెడ్డి, గంగల వెంకటయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం యాదవ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్,అంజి,పలకుర్ల రాజు,గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు...

# వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన గద్దం కృష్ణ కుమార్తె వివాహానికి,గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ పంపరి భాస్కర్ వివాహానికి మరియు కీ.శే.గద్దం బిక్షపతి - రాధ ల దంపతుల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఆమిదాల శ్రీధర్ గౌడ్,నాయకులు తంతరపల్లి భాస్కర్ గౌడ్,కొలిచెలిమ మల్లేష్,దేవరకొండ రాములు,దేవరకొండ శ్రీనివాస్, పంపరి ఎల్లయ్య,పొగాకు మల్లేష్,దిరావత్ పాండు నాయక్,గద్దం శ్రీకాంత్,బొమ్మలపల్లి రాజు యాదవ్,చినగళ్ళ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ట్రాఫిక్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరణ



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.30) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట ట్రాఫిక్ నూతన సిఐగా వై.కృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు.రాచకొండ కమిషనర్ కార్యాలయం నుంచి కృష్ణ బదిలీపై యాదగిరిగుట్టకు వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న సిఐ రవికుమార్ బదిలీపై చర్లపల్లి పోలీస్ స్టేషన్కి వెళ్లారు.యాదగిరిగుట్టలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నూతన సీఐ తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

# సెప్టెంబర్ 2న,జరిగే సీపీఐ కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి

-సీపీఐ మండల కార్యదర్శి ఎస్. ఆర్ కనకాచారి.



జనసముద్రం ఆగస్టు 30: డిండి :- అధిక ధరలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేసేందుకు సీపీఐ డిండి మండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాడు జీవనం సాగించలేని విధంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వాలు అదుపు చేసి సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ల వద్ద సెప్టెంబర్ 2న,రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు కనకాచారి తెలిపారు.

# వాహనదారులకు అనధికార స్టిక్కర్లను తొలగించాలని ముందస్తు సమాచారం. సిపి



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 రామగుండము కమీషనరేట్ పరిదిలో అనధికారిక వాహనాలకు ప్రెస్, ఆర్మీ, పోలీస్, ఇతర స్టిక్కర్ ఉన్న, నెంబర్ ప్లేట్స్ సరిగాలేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ : పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., అర్హత లేని వాహనాలపై ఉండే ప్రెస్, ఆర్మీ, పోలీస్, ఇతర శాఖల స్టిక్కర్ల ఉంటే తొలగించాలని, వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్ధేశించిన విదంగా ఉండాలని వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రా లు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు కంపని నుండి వచ్చిన సైలెన్సర్ కాకుండా మాడిఫై చేస్తే వాటిని, సైరన్లు సెప్టెంబర్ 02వ తేది లోపు తొలగించాలని వాహనదారులకు ముందస్తూ సమాచారం ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్ 03వ తేది నుండి రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబందనలకు విరుద్దమగా, ట్రాఫిక్ నిబందనలను ఉల్లఘించిన వారికీ జరిమానాలు విదిస్తూ వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ గారు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ ..... కొన్నిచోట్ల కొంతమంది పోలీస్, ఆర్మీ ,ఇతర డిపార్టుమెంట్ స్టిక్కర్, మీడియా సంస్థల్లో పనిచేయకున్నా ప్రెస్ అని యధేచ్చగా తమ వాహనాలపై వేసుకుని తిరుగుతున్నారని, వాటిని వెంటనే తొలగించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లను తమకు ఇష్టమొచ్చినట్లుగా, ఇతరులను ఆకర్షించేటట్లుగా మార్చేస్తున్నారు. ఉదాహరణకు 8055 నెంబరును BOSS లాగా మార్చేస్తున్నారు.వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేయడం, నెంబరు ప్లేటు లేకుండా, నెంబర్ కనిపించదకుండా నెంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు అంటించడం, నెంబర్ కనిపించడకుండా బెండ్ చేయడం, రకరకాల డిజైన్లతో నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేయడం నేరం.వాస్తవానికి రోడ్డు ప్రమాదాల్లో గానీ, ఇతరత్రా కేసులు చేధించడంలో వాహనాల నెంబర్లే ప్రధాన పాత్ర పోషిస్తాయి. అలాంటిది వాహనాల నెంబర్లు కనబడకుండా కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (HSRP) తప్పని సరిగా ఉండాలి. కొంతమంది యువత ద్విచక్రవాహనల సైలెన్సర్ మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వివిధ రకాల ప్రైవేటు వాహనాల కు ఎలాంటి అనుమతులు లేకుండా అత్యవసర సేవల సందర్భంగా వినియోగించే సైరన్ లను ఏర్పాటు చేసినారు. అట్టి వాహనదారులు వారం లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సైరన్లను తొలగించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిఒక్క వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రా లు లేకుండా, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపడం, తాత్కాలిక రిజిస్ట్రేషన్తో రిజిస్ట్రేషన్ చేయకుండ వాహనాలు నడపడం చేస్తున్నారు అట్టి వారి వాహనాలు సిజ్ చేయడం జరుగుతుంది. పైన తెలిపిన ఆదేశాలు, సూచనలు వాహనదారులు అందరు పాటించి నిబందలకు విరుద్ధంగా ఉన్న వారి వాహనాలను నిబందనల ప్రకారం సెప్టెంబర్ 02వ తేది లోపు మార్చుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 03 తేది నుండి ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి పి తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని

-కాప్రా సర్కిల్ డిసి జగన్

-ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్ జనసముద్రం ఆగస్టు 30:- కాప్రా మునిపల్ కార్యాలయంలో కాప్రా సర్కిల్ డీసీ జగన్ గారి అధ్యక్షతన వినాయక చవితి మరియు నిమర్జన ఏర్పాట్ల మీద అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా జరుగుకోవాలని, అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా జరుగుకోవాలని అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి మహేష్, ఈఈ హరిలాల్, సిఐ అంజయ్య, డీజీఎం సతీష్ , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, టిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం

- భద్రాచలం ఏ యస్ పీ అంకిత్ కుమార్ సంఖ్వార్



జనసముద్రం న్యూస్, ఆగస్టు 30 (భద్రాచలం) జీవనోపాధి కోసం రోడ్డుపై కూరగాయలు, పండ్లు, టీ లు కాఫీలు టిఫెన్లు అమ్ముకుని జీవనం సాగించే లబ్ధిదారులైన నక్క సుబ్రమణ్యం ఇనుముల ప్రవీణ్ షేక్ గౌస్య మణి తదితర చిరువ్యాపారులకు 60 వేల రూపాయల విలువ గల తోపుడు బండ్లను చార్జబుల్ దీపాలను అందించి రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం అని అభినందిస్తూ ఈ ప్రాంతంలో రోటరీ క్లబ్లులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా పాల్గొన్న భద్రాచలం ఏ యస్ పీ ఐపీయస్ అధికారి అంకిత్ కుమార్ సంఖ్వార్ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ అధ్యక్షులు డా.రమేష బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నరు డాబూసిరెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ ధనికొండ రాఘవయ్య కార్యదర్శి రొటేరియన్ గంజి సంపత్ లతో పాటు ముఖ్యఅతిధి ఏయస్పీ గారి చేతులమీదుగా రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ నందు నూతన సభ్యులుగా చేరిన బొలిశెట్టి రంగారావు రిటైర్డ్ ఈ ఈ ప్రభాకర్ మరియా నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు

# డిండిలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ప్రారంభం



జనసముద్రం ఆగస్టు 30: డిండి :- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ క్రీడా పోటీలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలను డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ పోటీలలో సెలక్షన్స్ నిర్వహించి,డివిజన్ స్థాయికి పంపుతున్నట్లు,క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,క్రమశిక్షణను కలిగిస్తాయని ఆయన అన్నారు.వాలీబాల్,కోకో,కబడ్డీ క్రీడాంశాలలో సెలక్షన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల,ఆర్బిఆర్బి పాఠశాల,కస్తూర్బా పాఠశాల మరియు మండలంలోని చెరుకువల్లి, కావేవల్లి,గోనబోయినవల్లి, కందుకూర్,తవకలాపూర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సెలక్షన్స్ లో పోటీపడ్డారు.ఈ క్రీడలను మండలంలోని వివిధ పాఠశాల పిడీలు,పీఈటీలు, యాదయ్య,శ్రీనయ్య,ఇద్దయ్య, రవి,సునీత,నవనీత,జ్యోతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు మానవ మునగడకు జీవనాధారం

**– రాజుగుంట పంచాయతీ అనుంపల్లి గ్రామంలో జరిగిన వన మహోత్సవంలో పాల్గొన్న సాయి వికాస్ రెడ్డి**



చిట్వేలి జనసముద్రం ఆగస్టు 30 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజు గుంట పంచాయతీ అనుపల్లి గ్రామ సమీపాన రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ అధ్యక్షతన అటవీ శాఖ భాగస్వామ్యంతో వన మహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రూపానంద రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ముక్క సాయి వికాస్ రెడ్డి ప్రత్యేక అతిథి గా హాజరయ్యారు ఉత్సాహంగా వనమహోత్సవ కార్యక్రమానికి వందల మంది ప్రజలు హాజరు కావడం నిజంగా చాలా సంతోషదాయకం ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ అడవులను కాపాడుకోకపోతే భవిష్యత్తు చాలా ప్రమాదకర స్థాయిలో ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం ఒక చెట్టు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆశయం చాలా గొప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా గొప్పగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారని ఆయన కొనియాడారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్న రోజే ప్రకృతి మనకు సహకరిస్తుందని పర్యావరణాన్ని కాపాడ్డానికి కేవలం మొక్కలు నాటడమే మార్గమనే జగమెరిగిన సత్యం అని ఏదో ఈ రోజు మనం వచ్చాం మొక్కల నాటాం అన్నట్లుగా కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కల నాటి వాటి సంరక్షణ చర్యల కోసం ప్రయత్నం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ధీరజ్ పారిస్టర్ శ్రీనివాసులు సావిత్రి ఫారెస్ట్ అధికారులు వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి శేఖర్ బత్తిన వేణుగోపాల్ రెడ్డిజనసేన నాయకులు మాదాసి నరసింహ తెలుగుదేశం నాయకులు కాకర్ల నాగార్జున రామాంజనేయులు తెలుగుదేశం నాయకులు ఎన్నారు లోకనాథ్ ఎన్ఆర్ఐ లోకనాథ్ అనంతయ్య సుబ్రహ్మణ్యం యాదవ్ బాలకృష్ణ రంగయ్య వెంకటరమణ చెంగల్ రాయుడు పెయింటర్ పెంచలయ్య అనుంపల్లి యువత ఈ కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు అందించారు

## ఘనంగా వన మహోత్సవం

మహానంది, ఆగస్టు 30: మహానంది మండలం గాజులపల్లి ఆర్ఎసలో అటవీశాఖ శుక్రవారం ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించింది. చలమ రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయం ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. అంతకముందు వనమహోత్సవంలో భాగంగా గ్రామంలోని ప్రజలతో కలసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అస్లాం బాషా, ఈవోఆర్డీ శివనాగజ్యోతి, ఉపాధి హామీ పథకం ఏపీఎం మనోహర్, పంచాయతీ కార్యదర్శి కలువ భాస్కర్, ఫారెస్ట్ ఆఫీసర్ కిషోర్, ఖాశీం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు. ఆత్మకూరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ వి.సాయిబాబా అన్నారు. వన మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆత్మకూరు రేంజ్ అధికారి పట్టాభి, కళాశాల ప్రిన్సిపాల్ జిష్ణు నాగవిజయ్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతిబాయి, అధ్యాపకులు తదితరులు ఉన్నారు. వెలుగోడు: ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి పరిరక్షించాలని అటవీశాఖ అధికారి ఎంఏ ఖాన్ అన్నారు. కేజీబీవీలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. మొక్కలు నాటి నీరు పోశారు. కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనిజ పాల్గొన్నారు.



## భూ కబ్జాదారుల నుండి గ్రామస్థలాన్ని కాపాడుకుందాం.

**– ఆంగోత్ యేసు హరిరామ్ రోజుకో గాలి వార్తా ప్రచారం చేస్తున్నారు.**

**– గ్రామానికి సంబంధించిన స్థలమని తెలిసి కూడా కన్స్ట్రక్షన్ ప్రారంభించారు.**





జన సముద్రం న్యూస్ ఆగస్టు 30 మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో గల సిఎంసి ల్యాండ్ కొంతమంది వ్యక్తిగత లాభం కోసం ఈ స్థలాన్ని ఆక్రమించి కన్స్ట్రక్షన్ ప్రారంభించారు. సుదీర్ఘ పోరాటం చేసి 2009లో రోడ్డు సెంటర్లో 1840 గజాలు సీఎంసి స్థలాన్ని సాధించుకున్నాం గత 13 సంవత్సరాలు అనేక చిక్కులు చికాకులు అవంతరాల అధికమించి ఈ స్థలానికి ఫెన్సింగ్ చేయించుకున్న బయ్యారం బురాబందులు కన్ను పడి భూమిని ఆక్రమించారు రాజకీయ నాయకులను కలెక్టర్లను కలిసి గ్రామానికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కడుతున్నారని కంప్లైంట్ చేసిన ఎవరి మాట వినకుండా పనులు ప్రారంభించారు గ్రామస్తులం కొంతమంది వెళ్లి ఈ పనులు ఆపేయండి అని అడిగినందుకు కొంతమంది రౌడీలను పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నారు అధికారులు ఎమ్మెల్యే ఎంపీలు అధికారులకు ఫోన్ చేసి పని ఆపివేయండి అని చెప్పినా పని మాత్రం ఆపకుండా పనులు చేస్తున్నారు ఇదేం పని అని అడిగినందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారు. గ్రామానికి సంబంధించిన సిఎంసి ల్యాండ్ ని దక్కించుకోవాలంటే పెద్ద ఎత్తున నిరసన తెలియజేయాలని రెండవ తారీఖున నిరసన కార్యక్రమం ప్రారంభించి ఆ బూ బకాసురులకు తగిన బుద్ధి చెప్పాలని బయ్యారం మండలంలోని అఖిలపక్ష భేటీ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన సిఎంసి ల్యాండ్ ని కలిసికట్టుగా అన్ని గ్రామాల ప్రజలు ఈ సమస్యపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ మాట్లాడుతూ బయ్యారం మండలం సమస్యఅందరికి సంబంధించిన ది కాబట్టి ప్రతి ఒక్కరం సహకరిస్తామని అఖిలపక్ష భేటీ లో మాట్లాడారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బండారి ఐలయ్య మాట్లాడుతూ రేపు రెండవ తారీకు జరగబోయే నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున మా గ్రామం నుంచి ప్రజలను తరలించి జయప్రదం చేస్తామని మాట్లాడారు అన్ని సామాజిక వర్గాల ప్రజల నుండి ఇద్దరిద్దరితో కమిటీ వేయించి ప్రజలను తరలించి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ మాదంశెట్టి నాగేశ్వరావు రావూరి శరత్ భూక్య రవి నాయక్ నాయి ని శ్రీనివాసరెడ్డి బండారి ఐలయ్య రాంబాబు మాతంగి ఉపేందర్ వెంకటేశ్వర్లు రాయల రాజేష్ చిలకపత్తిని పుల్లయ్య బొడ్డు నరసయ్య పుల్లూరి బాలరాజు పందుల శ్రీను దానసరి భద్రయ్య గట్టు రమేష్ చల్ల సురేష్ గట్టు శ్రీను చారి తదితరులు పాల్గొన్నారు

## వైభవముగా చిన్న వెంకన్న సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల ,ఆగస్టు 30:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయ అనివేట్టి మండపం వద్ద శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నాలుగవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవముగా నిర్వహించారు. ముందుగా మండపాన్ని శుభ్రపరిచి మామిడి తోరణాలు, అరటిబోదులు, సుగంధ భరిత పుష్పమాలికలతో వేదికను ఏర్పాటు చేశారు.వేదికపై అమ్మవార్లను ఉంచి పండితులు విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధ రావు దంపతులు పాల్గొన్నారు.వేరువేరు ప్రాంతాల నుండి మహిళా భక్తులు వేకుజామునే మండపం వద్దకు చేరుకున్నారు.వారికి దేవస్థానం వారు పూజా సామాగ్రిని ఏర్పాటు చేశారు.సుమారు 2500 మంది మహిళలు పాల్గొని అర్చకులు బోధన చేసిన విధముగా అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# నేడు ఆరుగురు ఐఏఎసల రిటైర్మెంట్

అమరావతి, ఆగస్టు 3 1 రాష్ట్రంలో ఒకేసారి ఆరుగురు ఐఏఎస్ అధికారులు శనివారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ మేరకు సంబంధిత జీవోను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. ఈ జాబితాలో వైసీపీ హయాంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రజత్ భార్గవ ఉన్నారు. అయితే.. ఐఏఎసల బదిలీల్లో భాగంగా ఈయనను కూటమి ప్రభుత్వం జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా, రిటైర్మెంట్ ముందు రోజు ఆయనకు ఊరటకల్పిస్తూ.. శుక్రవారం ఆయనను సాధారణ పరిపాలన శాఖ పరిధిలోని జీపీఎం అండ్ ఏఆర్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. శనివారం బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ పోస్టులోనే రిటైర్ కానున్నారు. ప్రస్తుతం చీఫ్ కమిషనర్ ఆఫ్ ట్యాక్సెసగా ఉన్న ఎం. గిరిజా శంకర్ కూడా శనివారం రిటైర్ కాబోతున్నారు. దీంతో ఎక్సైజ్, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ముఖేశ్ కుమార్ మీనాకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ట్యాక్సెసగా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ బి. శ్రీధర్, అదనపు ఎన్నికల అధికారి పి. కోటేశ్వరరావు, బాపట్ల జాయింట్ కలెక్టర్ పి. సుబ్బారావు కూడా శనివారం




పదవీ విరమణ చేయనున్నారు. స్టేట్ డిప్యుటేషన్‌పై ఏపీకి వచ్చిన ఐఐఎస్ అధికారి నంద కిశోర్‌ను ప్రభుత్వం మాతృ సంస్థకు పంపించింది. ఆయన డిప్యుటేషన్ గడువు ఐదేళ్లు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను రిలీవ్ చేసింది. ఆయన 2019 ఆగస్టులో ఇంటర్ స్టేట్ డిప్యుటేషన్‌పై ఏపీకి వచ్చారు.

# పక్కా స్కెచ్‌తోనే..



అమరావతి, ఆగస్టు 30 గత ప్రభుత్వంలో పక్కా స్కెచ్‌తోనే ముంబై నటి కాదంబరి జెత్వానీని వేధించారు. నాటి ముఖ్యమంత్రి జగన్ తన సొంత మనుషులను కాపాడుకోవడం కోసం ఓ మహిళను బలి చేశారు. ఐపీఎస్ అధికారులు, పోలీసులు 24 గంటల్లో కథ నడిపారు. నిబంధలనకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు. నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పోలీసులు దారుణం వ్యవహరించిన తీరు వెలుగులోకి వచ్చింది. సాధారణంగా పదేళ్లలోపు శిక్ష పడే కేసు, సివిల్ కేసులో మహిళను విచారించేందుకు నోటీసు ఇవ్వాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం విచారించాలి. ఆ నిబంధనలన్నీ తుంగలోకి తొక్కారు. ఈ కథ మొత్తం తాడేపల్లి డైరెక్షన్‌లో సాగింది. పోలీసులు ఆగమేఘాలపై వారెంట్ తీసుకుని ముంబై వెళ్లారు. ఎస్ఐ స్థాయి అధికారి వెళ్లాల్సిన ఈ కేసులో ఎస్పీ స్థాయి అధికారి వెళ్లారు. కాదంబరి జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను విజయవాడకు తీసుకొచ్చి ఎన్నో విధాలుగా వేధించారు. మిత్రుడు సజ్జన్ జిందాల్‌కు సహాయ పడేందుకు నాటి జగన్ సర్కారు ఆడించిన డ్రామాలో అసలు విషయం బట్టబయలైంది. ఎక్కడో ముంబైలో వైద్యురాలు, సినిమాల్లో నటించే జత్వానీ ఎన్టీఆర్ జిల్లాఇబ్రహీంపట్నం సమీపంలో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ భూముల్ని దౌర్జన్యంగా తన పేరిట రాయించుకున్నారని అల్లిన కథ పూర్తి కట్టుకథగా తేలింది. నాడు వైసీపీ పెద్దలు వేసిన స్కెచ్‌ను నిజమని నిరూపించేందుకు పోలీసుఅధికారులు అత్యుత్సాహం చూపారు. అంతర్జాతీయ స్థాయి నేరస్థురాలు అయినట్టు ఎస్పీ స్థాయి అధికారి ముంబై వెళ్లి ఓ మహిళపై ప్రతాపం చూపారు. సజ్జన్ జిందాల్‌ను రేప్ కేసు నుంచి రక్షించడం కోసం జత్వానీ కుటుంబాన్ని వేధింపులకు గురిచేశారు. పోలీసు అధికారులు తాము అనుకున్నది చేశాక బాధితులను బెదిరించి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకుని విడిచిపెట్టారు. ముంబై నటి వ్యక్తిత్వం, ఆమెకున్న సంబంధాలు.. అవన్నీ అంతర్గత విషయాలు. ఆమె బ్లాక్‌మెయిల్ చేస్తే తప్పు చేయనివారు పోలీసు స్టేషన్లు, కోర్టుల్ని ఆశ్రయించవచ్చు. అలాకాకుండా ఒక రాష్ట్ర ప్రభుత్వం మహిళతో వ్యవహరించాల్సిన తీరు ఇదేనా అనే ప్రశ్నకు నాటి వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలు సమాధానంచెప్పాలి. విద్యాసాగర్‌తో జత్వానీపై ఫిర్యాదు ఇప్పించారు. అదే విద్యాసాగర్ నగ్నచిత్రాల్ని మహిళ మొబైల్‌కు పంపించడం తప్పుకాదా? పెళ్లైన 14నెలలకే భార్యను వదిలేసిన విద్యాసాగర్ ఫిర్యాదులో జత్వానీతో తనకున్న సంబంధాలు ఏమిటో వెల్లడించలేదు. తన భూమి కొట్టేసేందుకు ప్రయత్నించిందని పోలీసులకు ఇచ్చిన ఆధారాలు పూర్తిగా ఫ్యాబ్రికేట్. ఈ విషయం ఇలా ఉంచితే పోలీసులు ఒక మహిళను నిర్బంధించడాన్ని అందరూ వేలెత్తి చూపిస్తున్నారు. ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకొస్తే వెంటనే కోర్టులో ప్రవేశపెట్టి అవసరమైతే కస్టడీలోకి తీసుకోవాలి. ఇలాంటి వాస్తవాలు పక్కన పెట్టి అరాచకాలకు సహకరించిన పోలీసులకు వత్తాసు పలకడం బాధ్యత గల జర్నలిజం అవుతుందా? పారిశ్రామికవేత్తల్ని ప్రభుత్వం బెదిరిస్తోందంటూ పొంతనలేని కథనం రాసే ముందు జగన్ హయాంలో అనేక కంపెనీలు పారిపోయిన విషయాన్ని ప్రస్తావించలేదు. అమర్‌రాజా నుంచి జాకీ వరకూ, రిలయన్స్ నుంచి లులూ వరకూ ఎన్నో వెళ్లిపోయాయి. జగన్ స్నేహితుడి కోసం వైపీఎస్ అధికారులు చేసిన నీచాన్ని సమర్థించడమే దారుణం. మహిళలకు జరిగిన అన్యాయాన్ని బాధ్యత గల మీడియా ప్రజల్లోకి తీసుకెళితే ఎల్లో రాతలంటూ గగ్గోలు పెడుతూ పైశాచికానందం పొందడం విడ్డూరంగా ఉంది. ముంబై నటి కేసులో జగన్ రోతపత్రిక వ్యవహరించిన తీరు అత్యుత్సాహం కాదా? ఇక్కడ జరిగింది అంతర్జాతీయ కుట్ర కాదు. పెద్ద గ్యాంగ్‌వార్, వేల కోట్ల కుంభకోణమూ కాదు. కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం. ఒకవ్యక్తి భూమిని కాజేసేందుకు ఓ మహిళ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బ్లాక్‌మెయిల్ చేస్తోందనేది ఫిర్యాదు మాత్రమే. పూర్తిగా సివిల్ వివాదమైన ఇలాంటి ఫిర్యాదు సామాన్యుల నుంచి వస్తే పోలీసులు కోర్టుకు వెళ్లమని సలహా ఇస్తారు. ఒకవేళ తీసుకున్నా నోటీసు ఇచ్చి అవతలి వ్యక్తిని విచారణకు పిలుస్తారు. అలా రాకపోతే వారెంట్ ఇచ్చి పోలీసుల్ని పంపుతారు. ఇలాంటి కేసుల్లో ఎస్ఐ అంతకన్నా ఎక్కువైతే సీఐ బృందం వెళుతుంది. ఐపీఎసలు వెళ్లరు. కానీ ముంబైలో డాన్ కోసం వెళ్లినట్లు ఒక నటి కోసం ఐపీఎస్ అధికారి నేతృత్వంలో పోలీసు బృందం వెళ్లడం అవసరమా? అనేప్రశ్నకు రోతమీడియా వద్ద సమాధానం లేదు. ముంబైలో ఎవరో వ్యాపారవేత్తపై ఒక నటి రేప్ కేసు పెడితే అక్కడి పోలీసుల్ని ఆయన మేనేజ్ చేశారు. ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడు ఏపీ సర్కారు సాయం కోరితే నాటి ప్రభుత్వ పెద్దలు వైపీఎస్ అధికారులను రంగంలోకి దించారు. ఓ మహిళను, ఆమె కుటుంబాన్ని బలవంతంగా తీసుకొచ్చి, బెదిరించి ఖాళీ పేపర్లపై సంతకాలు చేయించుకోవడం కుట్ర కాదా. ముంబైలో బాంద్రా కుర్లా కాంప్లెక్స్ స్టేషన్‌లో 2023 డిసెంబరు 17న సజ్జన్ జిందాల్‌పై కేసు నమోదయింది. ఆ తరువాత 12 రోజులకు అంటే 2023 డిసెంబరు 29న సజ్జన్ జిందాల్ తాడేపల్లిలో జగన్‌ను కలిశారు. 2024 ఫిబ్రవరి 2న కుక్కల విద్యాసాగర్ ఇబ్రహీంపట్నం పోలీసులకు జత్వానీపై ఫిర్యాదు చేశారు. 3వ తేదీన పోలీసులు ముంబై నుంచి జెత్వానీని తీసుకొచ్చారు. పోలీసులు చెప్పిన వాటికన్నింటికీ జెత్వానీ తల్లిదండ్రులు పూర్తిగా అంగీకరించిన తరువాతే ఆమెకు ఫిబ్రవరి 14న బెయిల్ వచ్చింది. ఆ మరుసటి రోజు.. ఫిబ్రవరి 15న కడపలో జరిగిన స్టీల్ ప్లాంట్ భూమి పూజా కార్యక్రమంలో సజ్జన్ జిందాల్ పాల్గొన్నారు. పోలీసులు చెప్పినట్టుగా... ముంబైలో సజ్జన్‌పై పెట్టిన కేసు విచారణకు జెత్వానీ హాజరు కాలేదు. దీంతో ముంబై పోలీసులు మార్చి 15న కేసు క్లోజ్ చేశారు. జాతీయస్థాయిలో చర్చనీయాంశమైన ఈ కుట్రకోణంలో బయటికి వస్తున్న వాస్తవాలు వింటుంటే మాఫియా డాన్‌లను మించిన స్కెచ్‌లు వేశారు. నాడు వైపీఎస్ అధికారులు ఆడిన డ్రామా మిస్ ఫైర్ అయింది. జగన్ స్నేహితుడైన సజ్జన్ జిందాల్‌ను రేప్ కేసు నుంచి రక్షించడం కోసం ఆయన పార్టీకి చెందిన కుక్కల విద్యాసాగర్‌తో పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ముంబై నటికి విజయవాడ సమీపంలో భూమి కొనాల్సిన అవసరం ఏముందనే విషయాన్ని పక్కన బెట్టేశారు. ఆమెతో పాటు తల్లిదండ్రులను అరెస్ట్ చేసి తీసుకొచ్చారు. పోలీసుల దర్యాప్తులో ఇవన్నీ బయటికి వస్తుండటంతో వైసీపీ నేతలతో పాటు జగన్ మీడియా రంగంలోకి దిగి ఆమె వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తే పారిశ్రామికవేత్తలు పారిపోతారంటూ వార్తలు వండటం మొదలు పెట్టింది.

# కాసులిస్తేనే కాన్పులు

తన దగ్గర వచ్చే ప్రతి రోగి నుంచి ఏదో ఒక వంకతో డబ్బులు వసూలు చేస్తాడని, ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని చెబుకుంటున్నారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉంటే, ఇంకొక పక్క ఇలాంటి అవినీతిపరులైన డాక్టర్లు మరియు సిబ్బందిచే ప్రజలకు లభించవలసిన ఫలాలు అందని ద్రాక్షలా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మరియు జిల్లా వైద్యాధికారి మంజు వాణి వెంటనే స్పందించి, విచారణ చేపట్టి, డాక్టర్ బాబా బుడెన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**జిల్లా ఆసుపత్రి సూపర్‌డెంట్ రోహిల్ కుమార్ వివరణ:**

జిల్లా ఆసుపత్రి నందు ప్రతిరోజు జరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్లకు డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై జిల్లా ఆసుపత్రి సూపర్‌డెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ కు వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని, ఉచితంగా చేయాల్సిన ఆపరేషన్లకు డబ్బులు వసూలు చేయడం తప్పేనని, ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# పర్యాటకానికి సొబగులు

అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో కొత్త ప్రాజెక్టులు 'కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదు. హొటళ్లు, అతిథిగృహాలు నిర్మించి వదిలేస్తే ఉపయోగం ఉండదు. నిరంతరం వీటి. నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులు వస్తారు. అందుకే కొత్త ప్రాజెక్టులన్నీ ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలి. తెలంగాణాలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతో పాటు ఆటవీ ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి. అవసరమైన చోట్ల రాత్రి విడిది. ఉండేలా. కాటేజీలను నిర్మించాలి. పారిశ్రామికవేత్తలకు ఆహ్వానంహైదరాబాద్ బయట సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్కు ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ" పార్క్ ఉంచాలి. గుజరాత్లోని జామ్నగర్లో ఆనంత్ అంబానీ మూడువేల ఎకరాల్లో వనతార పేరిట వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా రాష్ట్రానికి ఆహ్వానించాలి. వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉంది. అక్కడ ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలి. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్స్టిట్యూట్ తరహాలో ప్రకృతి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను పిలవాలి.యాదాద్రి రాజగోపురానికి బంగారు తాపడం తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్టకూ టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలి. తితిదే మాదిరే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధివిధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలి. యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలి. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు సగంలో ఆగాయి. ఇంరా చేయాల్సిన పనుల వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలి. కీసరగుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా నిర్మించాలి. ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీలు హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలి. ఇందులో తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త విధానం తయారు చేయాలి. వివిధ దేశాల నుంచి వచ్చేవారు. నేరుగా ఎయిర్పోర్ట్ నుంచి ఆసుపత్రికి వెళ్లి వైద్యుల అపాయింట్మెంట్, చికిత్స తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలి' అని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న వేములవాడ ఆలయ అర్చకులు. చిత్రంలో ఆది శ్రీనివాస్

# రాష్ట్రానికి పచ్చ తోరణం

అమరావతి, మంగళగిరి, ఆగస్టు 30: 'భావితరాల భవిష్యత్తు అంతా పర్యావరణం మీదే ఆధారపడి ఉంది. అలాంటి పర్యావరణాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసింది. అందుకే కూటమి ప్రభుత్వం పర్యావరణ సంస్కరణకు ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా చెట్ల పెంపకాన్ని చేపడుతున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి మంగళగిరిలోని ఎకోపార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఎర్రచందనం స్మగ్లర్ల ఆట కట్టిస్తామని, డ్రోన్ టెక్నాలజీతో స్మగ్లింగ్‌ను అడ్డుకుంటామని చెప్పారు. ఇకపై స్మగ్లింగ్ కోసం అడవుల్లో అడుగు పెట్టేవారికి అదే చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో జపాన్ టెక్నాలజీ మియాబకీ విధానంలో నగర వనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాష్ట్రాన్ని జీవవైవిధ్యానికి చిరునామాగా తీర్చిదిద్దుతామన్నారు. 13 వన్య సంరక్షణా కేంద్రాలు, మూడు జాతీయ పార్కులు, రెండు జూ పార్కులు, ఒక టైగర్ పార్కు, ఒక ఏనుగుల సంరక్షణ కేంద్రం రాష్ట్రానికి రాబోతున్నాయని చెప్పారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల వద్ద 5,300 ఎకరాల విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద పులుల అభయారణ్యం వస్తుందన్నారు. పులులను చూసేందుకు వీలుగా సఫారీని కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. ఈ లక్ష్యాన్ని సాధించే బాధ్యతను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మీద పెట్టామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండేసి మొక్కలను నాటితే ఒక్క సంవత్సరంలోనే పది కోట్ల చెట్లు వచ్చేస్తాయన్నారు. 'ఈ ఏడాది రాష్ట్రంలో కోటి మొక్కలను నాటుతున్నాం. ఈ మొక్కల పెంపకం వలన 0.33 శాతం పచ్చదనం పెరుగుతుంది. ఇదొక ఉద్యమంగా తీసుకుపోతే మనం అనుకున్న లక్ష్యాన్ని తేలికగా చేరుకోవచ్చు' అని చెప్పారు. మంగళగిరి ఎకో పార్కును చూస్తే చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. 'ఎకో పార్కుతోపాటు ఓ పక్క ఎయిమ్స్, మరో పక్క ఏపీయస్పీ ఆరవ బెటాలియన్... రాజధాని అమరావతి నడిబొడ్డులో ఇంత బ్రహ్మాండమైన ఎకో పార్కు ఉందంటే చాలా సంతోషం కలుగుతోంది. ఇక్కడికి వస్తే మరో ప్రపంచానికి వచ్చిన ఫీలింగ్ కలుగుతోంది. ఇక్కడే ఇల్లు కట్టుకుని ఉండిపోవాలని అనిపిస్తుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ ఎకోపార్కుకు రోజుకు మూడొందల మంది వాకింగ్ వస్తున్నారని, త్వరలోనే ఈ సంఖ్య మూడు వేలు కావాలని ఆకాంక్షించారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. 'పర్యావరణంలో పెనుమార్పులు వస్తున్నాయి. దీనివలన తుపానులు, క్లౌడ్ బరెస్టులు జరుగుతున్నాయి. కేరళలో ఇదే జరిగింది. వీటి నివారణకు ఏకైక మార్గం చెట్ల పెంపకం ఒక్కటే. అందుకే పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు చెట్ల పెంపకంపై దృష్టి పెట్టాలి. అమరావతి రాజధానిని బ్లూ అండ్ గ్రీన్ కాన్సెప్ట్‌తో నిర్మిస్తున్నాం. ఇందులో 52 శాతం పచ్చదనం ఉంటుంది. గత అయిదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం గతంలో తాము అడవుల్లో పెంచిన ఎర్రచందనాన్ని పెద్దఎత్తున స్మగ్లింగ్ చేయించింది. రుషికొండను నాశనం చేసి జగన్ ప్యాలెస్ కట్టుకున్నారు. ఇక్కడ ఎకో పార్కు సుందరంగా ఉందని పవన్‌కల్యాణ్ కూడా ఓ ప్యాలెస్ కట్టుకుంటే మీరు ఊరుకుంటారా..? కానీ, పవన్ అలా చేయరు. వేరేవారు కట్టినా తాట తీస్తారు. అదీ ఆయన మనస్తత్వం. మేం చెట్లు పెంచుతాం కానీ... ఎక్కడా ఒక్క చెట్టుకూడా కొట్టనివ్వం అని ప్రజలకు హామీ ఇస్తున్నాం' అని చెప్పారు. సమాజంలో జీవ వైవిధ్యం తప్పనిసరని, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అప్పుడే భవిష్యత్తు ఉంటుందన్నారు. జీవ వైవిధ్యానికి రాష్ట్రం ఓ చిరునామాగా మారాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో 32 కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నగర వనాలను పెంచుతామన్నారు. 2047 నాటికి ఏపీ నంబర్‌వన్ రాష్ట్రంగా మారాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి కచ్చితంగా మరిన్ని పెట్టుబడులు తెస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని, పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ ఏసురత్నం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరామ్, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెట్లను ఇష్టానుసారం నరికివేసి పర్యావరణాన్ని పూర్తిగా విధ్వంసం చేస్తే తాము పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వన మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది సమిష్టి బాధ్యత అన్నారు. ఇపుడు మనం నాటే చెట్లు మన భావితరాల వారి భవిష్యత్తు కోసమన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. వాతావరణాన్ని పర్యరక్షించుకుంటే తప్ప మానవజాతికి మనుగడ లేదన్నారు. మొక్కల పెంపకాన్ని, వృక్షసంపద, పచ్చదనం పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకుని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వనమహోత్సవంలో పాల్గొనాలని పవన్ పిలుపునిచ్చారు. వన మహోత్సవ ప్రారంభం సందర్భంగా ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'రాష్ట్రంలో 29శాతమే పచ్చదనం ఉంది. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి. పచ్చదనంతో రాష్ట్రమంతా కళకళలాడాలి. ఇదే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది. మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ద్వారా 50 శాతం పచ్చదనంతో నిండాలి. దేశీయ జాతి మొక్కలను ఎంపిక చేసుకోవాలి. తద్వారా జీవ వైవిద్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చు. కార్తీక మాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటాలి. వేప, రావి, ఉసిరి, చింత, కానుగ, శ్రీగంధం, మర్రి, అశోక, రేలా, దిరిసెంమారేడు, కదంబం, జమ్మి, సీతా అశోక, వెలగ, సీతాఫలం వంటి ఎన్నో రకాలు అందరికీ ఉపయోగపడతాయి. వేగంగా పెరుగుతాయని.. కోనో కార్పస్, ఏడు ఆకుల పాల, మడగాస్కర్ ఆల్మన్, ఆస్ట్రేలియా తుమ్మ వంటి అన్యజాతుల మొక్కలు నాటితే వాటివల్ల పర్యావరణానికి మేలు కంటే కీడు అధికంగా ఉంటుంది. అందువల్ల కోనోకార్పస్ మొక్కల్ని నాటడం మానేయాలి' అని పవన్ సూచించారు.

# ఎవరున్నా వదలొద్దు

అమరావతి, ఆగస్టు 30 ముంబై నటి కేసును పూర్తి పారదర్శంగా దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. ఒక రాష్ట్ర ప్రభుత్వమే మాఫియాగా మారి ఒక మహిళను, ఆమె కుటుంబాన్ని దారుణంగా వేధించిన ఈ కేసులో ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టొద్దన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు, శాంతిభద్రతలపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్షించారు. ముంబై నటిని వేధించిన వైపీఎస్ మాఫియా, గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కాలేజీ బాలికల హాస్టల్‌లో సీక్రెట్ కెమెరా వివాదం, మదనపల్లె ఫైళ్ల దహనం కేసులో పురోగతి, మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు తదితర అంశాలపై చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులంటే జాతీయ స్థాయిలో మంచి పేరు, గౌరవం ఉండేవని, గత ఐదేళ్లలో మాఫియాలా వ్యవహరించిన కొందరు ఐపీఎసల వల్ల ఏపీ పోలీస్ ఇమేజ్ దెబ్బతిందని సీఎం వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయి శాంతిభద్రతల సమస్యలకు పరిష్కారం చూపించిన ఘనత ఏపీ ఐపీఎసలకు ఒకప్పుడు ఉండేదని, ఇప్పుడు ఒక్కొక్కటి వింటుంటే అసహ్యం వేస్తోందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో ఏపీ పోలీసు ప్రతిష్ట పెరగాలంటే ముంబై నటి కేసు పూర్తి పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడా పొరపాటు లేకుండా, ఎవరు తప్పు చేసినా వదలకుండా చట్టం ముందు నిలబెట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలా.. రాజకీయ నాయకులా.. ఐపీఎస్ అధికారులా.. అనేది చూడకుండా తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవాలని నిర్దేశించారు. గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కళాశాల మహిళా హాస్టల్‌లో రహస్య కెమెరా వివాదంపైనా సీఎం ఆరా తీశారు. ఆ ఘటన వెనకున్న వ్యక్తుల్ని శిక్షించాలని, కుట్రకోణాన్ని పరిశీలించి, ఉంటే వదిలి పెట్టొద్దన్నారు. విద్యార్థినులకు పూర్తి భరోసా కల్పించి, వారిని రెచ్చగొడుతున్న వారిపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఆడపిల్లల జోలికి ఎవరొచ్చినా ఊరుకోవద్దని, వారి భద్రతే ప్రభుత్వానికి ముఖ్యమని స్పష్టం చేశారు. మదనపల్లె ఫైల్స్ దహనం కేసులో పురోగతి, గత ప్రభుత్వంలో భూ అక్రమాలపైనా సీఎం ఆరా తీశారు. వైసీపీ బాధితులు వేలల్లో ఉన్నారని, అందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులపై ఉందన్నారు. ఏపీ ఫైబర్ నెట్ కేసులో పురోగతి గురించి తెలుసుకున్నారు. బేవరేజెస్ కార్పొరేషన్‌లో అవినీతిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్యపాన నిషేధం పేరుతో ప్రజల్ని వంచించి మరోవైపు పేదల రక్తాన్ని నాసిరకం మద్యంతో పీల్చేసిన వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని అన్నారు. కీలకమైన కేసుల్లో పకడ్బందీ సాక్ష్యాలు సేకరించి బాధ్యులను జైలుకు పంపాలని చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా పాల్గొన్నారు. ముంబై నటి వ్యవహారంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్రం ప్రతిష్ఠను మంటగలిపిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఇక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు మాట్లాడారు.

# హాస్టల్ బాత్రూంలో కెమెరా కళ్లు!



మచిలీపట్నం/గుడ్లవల్లేరు/జేఎన్టీయూకే, ఆగస్టు 30 కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్‌రూమ్‌లలో 'హిడెన్' కెమెరాల కలకలం రేగింది. బాలికల వసతి గృహంలోని మూడు బాత్‌రూమ్‌లలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసి వీడియోలు తీశారనే అంశంపై గత రెండురోజులక్రితం విద్యార్థినులు కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అయితే, దీనిపై తక్షణమే స్పందించాల్సిన యాజమాన్యం.. విచారణ చేస్తున్నామని, చర్యలు తీసుకుంటామని చెబుతూ కాలయాపన చేసిందని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా వసతిగృహం నుంచి బయటకు వచ్చి వద్ద పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. 'ఉయ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. వసతిగృహంలోని వాష్‌రూమ్‌కు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో ఈ అంశం సోషల్ మీడియా ద్వారా వెలుగు చూసింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు తక్షణమే స్పందించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలని, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. కాగా, తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం రోజు రోజంతా విద్యార్థినులు ఆందోళన చేశారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో కొందరు విద్యార్థినీ, విద్యార్థుల మధ్య నెలకొన్న విభేదాలు బాలికల వసతిగృహంలోని వాష్‌రూమ్‌లో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసేవరకు వెళ్లినట్లు సమాచారం. విద్యార్థినులు వాష్‌రూమ్‌లోకి వెళ్లిన సమయంలో హిడెన్ కెమెరాల ద్వారా తీసిన వీడియోలు అదే కళాశాలకు చెందిన బాలుర వసతిగృహంలోని కొందరికి అందినట్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు 300 వరకు వీడియోలు తీశారని పేర్కొన్నారు. విద్యార్థినులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు బాలికల వసతి గృహానికి వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. హిడెన్ కెమారాలు ఏర్పాటు చేశారనే అంశంలో అనుమానితుడి లాప్‌ల్యాప్, అతనికి సహకరించిందనేఆరోపణలున్న మరో విద్యార్థినికి చెందిన ల్యాప్‌టాపలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని విద్యార్థినులు, కళాశాల యాజమాన్యం ఎదుట ఓపెన్ చేసి పోలీసులు పరిశీలించారు. ఈ ఘటనలో అనుమానితుడిగా ఉన్న ప్రకాశం జిల్లా పుల్లలచెరువు గ్రామానికి చెందిన బీటెక్ తుది సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదేవిధంగా అతనికి సహకరించినట్లుగా అనుమానిస్తున్న ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన విద్యార్థినితోపాటు, మరో విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫైనలియర్ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకోకముందే 'ఇలాంటి ఘటనకు పాల్పడతావా' అంటూ కొందరు విద్యార్థులు అతనికి దేహశుద్ధి చేశారు. వాష్‌రూమ్‌లో హిడెన్ కెమెరాల ఏర్పాటు అంశం వివాదాస్పదం కావడంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తక్షణం స్పందించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు ఘటనా స్థలానికి వెళ్లారు. విద్యార్థినీ, విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. రెండురోజుల క్రితమే ఈ ఘటనపై కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశామని, అయినా వారు పట్టించుకోలేదని తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసిన వారిపైనే చర్యలు తీసుకుంటామని లెక్చరర్లు తమపై బెదిరింపులకు పాల్పడ్డారని వాపోయారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం జరిగే వరకు కళాశాలకు వెళ్లేదిలేదని తేల్చి చెప్పారు. తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ వసతిగృహం ఎదుట భైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతోపాటే కూర్చుని మాట్లాడుతూ.. ఈ ఘటనను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఇలాంటి ఘటన జరగడం హేయమని అన్నారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతిగృహం వార్డెన్, కళాశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. అయినా శుక్రవారం సాయంత్రం వరకు విద్యార్థినులు ఆందోళన కొనసాగించారు. కలెక్టర్, ఎస్పీలతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మన ఇంటిలో ఆడబిడ్డలకు కష్టంవస్తే ఏవిధంగా స్పందిస్తామో, ఈ ఘటనలోనూ అదేవిధంగా స్పందించాలని అన్నారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని నిష్పక్షపాతంగా పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు. ఇదిలావుంటే, కళాశాల వాష్‌రూములలో కెమెరాలు పెట్టిన వ్యక్తుల ను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థినుల ఆందోళన నేపథ్యంలో వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలీసులు సాంకేతిక పరికరాలను వినియోగించి కాలేజీలోని ప్రతిగదినీ జల్లెడ పట్టారు. అదేవిధంగా బాత్‌రూమ్‌లలోనూ నిశితం గా గాలించారు. ఈ గాలింపు ప్రక్రియ సుమారు నాలుగు గంటలకు పైగానే సాగింది. అయితే.. ఎలాంటి కెమెరాలు లభించలేదని పోలీసులు తెలిపారు. దీంతో విద్యార్థినులు నిరసన విరమించారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాల ఘటనపై జేఎన్టీయూకే(కాకినాడ) ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి. రవీంద్రనాథ్ తెలిపారు. ఆ కళాశాల జేఎన్‌టీయూకే పరిధిలోకి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ఇన్‌చార్జి ఉమన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్సెస్ డైరెక్టర్ యూవీ రత్నకుమారి, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఏఎసఎన్ చక్రవర్తిలతో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. కాగా, శుక్రవారం బాలికల వసతి గృహానికి చేరుకుని యాజమాన్యం, విద్యార్థినులతో మాట్లాడి వివరాలు సేకరించినట్టు రవీంద్రనాథ్ తెలిపారు.

# రెండ్రోజుల పాటూ అతి భారీ వర్షాలకు ఛాన్స్




ఆంధ్రప్రదేశ్‌కు వాన ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు ఊపందుకున్నాయి.. రాష్ట్రవ్యాప్తంగా ముసురు వాతావరణం కనిపిస్తోంది. రెండు రోజులుగా పలు జిల్లాల్లో వానలు పడుతున్నాయి. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం తీవ్ర అల్పపీడనంగా మారింది. అల్పపీడనం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు కదులుతోంది.. ఆదివారం తెల్లవారుజామున వాయుగుండంగా బలపడుతుందని అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం ప్రభావంతో నేడు ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో ఓ మోస్తరు నుంచి భారీ వానలకు అవకాశం ఉందంటున్నారు. ఆదివారం పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయంటున్నారు. ఇవాళ కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి అంటున్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని.. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. అయితే ఈ వాయుగుండం తుఫాన్‌గా మారే సూచనలు లేవని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఏపీలో ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనంతపురం, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీగా వానలు పడే అవకాశం ఉందన్నారు. అలాగే అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయంటున్నారు. శుక్రవారం కురిసిన వానలకు పలు జిల్లాల్లో వీధులు, రోడ్లు, కాలువలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఈ వానలతో ఇబ్బందిపడ్డారు. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా కుంతలంలో 45.5, కడప జిల్లా పెద్దపసుపళ్లలో 37, అనకాపల్లి జిల్లా పరవాడలో 35.29, ప్రకాశం జిల్లా ఈదరలో 34.5, నంద్యాల జిల్లా పెద్దదేవళాపురంలో 34, కాకినాడ జిల్లా చొల్లంగిపేటలో 30మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల పాటూ భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందంటున్నారు.